అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

గురువారం 16-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 9 సంచిక: 46 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల: 6.50

వశ్శిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

జీవనో కార్మాలయం ముందు పోలీసుల పహారా...

## బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

### అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..ఆమోదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించటాన్ని, వేధించటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీ విడుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ వెబ్‌పోర్టల్ 'ద వైర్'తో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకారం, కక్షసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే సోదాల పేరుతో జరిగేదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖుల ...5లో

# కష్టజీవులపై దాడి

## మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామాన్యుల మనుగడ : వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని జ్యోతిబసునగర్ (శరత్‌చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిర్కాల్డ్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, జుమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య, ఏఐఖేఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజూకృష్ణన్, సీవీటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

మాట్లాడుతున్న వెంకట్

మాట్లాడుతున్న విజయరాఘవన్

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుటుంబీరిత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్ని ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మహాసభ నిర్మాణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంవత్సరాల నుంచి సొహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి నెట్టివేయబడుతున్నారనీ, బిలియనీర్ల అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనివారి సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందనీ, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారనీ, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ధనవంతుడిగా అదానీ ఎదిగాడని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను దెబ్బతీస్తున్నదనీ, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతంగా అమలు ...14లో

## కొండగట్టుకు రూ.500 కోట్లు

### ప్రపంచాన్ని ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతాం..

- 850 ఎకరాల్లో విస్తరణ పనులు.. 86ఎకరాల్లో సువిశాల పార్కింగ్
- వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు
- ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సూచనలు
- 25ఏండ్ల తరువాత తొలిసారి కొండగట్టును దర్శించుకున్న సీఎం కేసీఆర్
- కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు... మీడియా సహా అందరికీ అనుమతి నిరాకరణ

నవతెలంగాణ - కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

"ప్రపంచాన్నే ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు అంజన్న కేంద్రాన్ని రూపుదిద్దుతాం.. దేశంలో అతిపెద్ద హనుమాన్ క్షేత్రం ఎక్కడ ఉందంటే కొండగట్టు పేరు తలుచుకునేలా మారుస్తాం. మరో రూ.500 కోట్లు మంజూరు చేస్తాం. వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు కల్పిస్తాం. 850 ఎకరాల్లో ఆలయ విస్తరణ, అభివృద్ధి చేపడుతాం. సువిశాలమైన పార్కింగ్ కోసం 86 ఎకరాలు కేటాయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణం సహా పునరుణీ, అన్నదాన సత్రం, ...5లో

## త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి

### వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలి

- ఆస్తులు కోల్పోయినా, హత్యలకు గురైనా కార్యకర్తలు, ప్రజలు ఎర్రజెండాను వదలలేదు
- వారి నుంచి మనమంతా స్ఫూర్తి పొందాలి : తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపురలో నేడు జరిగే ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషనర్‌ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలన్నారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి ఎస్‌కేలోని డాక్టి కొమరయ్య హాల్లో సభ జరిగింది. నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తమ్మినేని మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో బీజేపీ ప్రభుత్వం త్రిపురలో అప్రజాస్వామిక పద్ధతులు అనుసరిస్తోందని, ఆ పార్టీ దమనకాండను అరికట్టాలన్నారు. త్రిపురలో ప్రతిపక్షాలతోపాటు వారిని అడ్డుకునే శక్తులను లేకుండా చేయాలని బీజేపీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టిన గతే బీజేపీ టీకటి పరిపాలనకు పడుతుందని హెచ్చరించారు. అదానీ ఆర్థిక అవకతవకలపై హిండెన్ బర్గ్ వెల్లడించిన.. బీజేపీ ...5లో

## అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ వేసిన పిటిషన్‌నూ పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 17న విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఆమె తరుపు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ...5లో

## నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

### మార్చి 13న పోలింగ్

- ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం జారీచేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న నామినేషన్లకు చివరి తేదీ కాగా, 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ ...5లో

## టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

### కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ విద్వేష ప్రసంగం

- వారిని వెంటాడి...వేటాడి చంపాలంటూ పిలుపు

న్యూఢిల్లీ : కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకొని హింసవుల్లు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్‌ను వెంటాడి..వెంటాడి చంపాలని కర్నాటక రాష్ట్ర చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొప్పాల్ జిల్లాలో యెల్‌బుర్గాలో బుధవారం జరిగిన ఒక సభలో కాతీల్ మాట్లాడుతూ, "మనమంతా (శ్రీరాముడి భక్తులం. టిప్పు సుల్తాన్‌కు కాదు. మీరంతా టిప్పు సుల్తాన్‌ను ఆరాధిస్తారా? (శ్రీరాముడ్ని ఆరాధిస్తారా? చెప్పండి. ఈ రాష్ట్రానికి కావాల్సింది హనుమంతుడి భక్తులు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ కాదు. టిప్పు సుల్తాన్ భక్తులు, ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు. వెంటాడి చంపేయండి" అంటూ తీవ్రమైన ...5లో

## పట్టాలు తప్పిన గోదావరి

### తప్పిన పెనుముప్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంకుషాపూర్‌వద్ద ఘటన

నవతెలంగాణ - ఘట్‌కేసర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రైలుకు పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్టం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌కు చేరుకోగానే పట్టాలు తప్పింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. మంగళవారం సాయంత్రం 5.25 గంటలకు విశాఖపట్టం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం ఉదయం 6.09 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు 6 బోగీలు అదుపు తప్పాయి. ఎస్1 నుంచి ఎస్4 తో పాటు 2 జనరల్ బోగీలను పట్టాలు తప్పాయి. రైలు పట్టాలు తప్పగానే పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అదుపు తప్పిన 6 బోగీలను ఉదయం 8 గంటలకు రైల్వే అధికారులు విడదీసి ...5లో

నవతెలంగాణ

# ఇటుక బట్టీల్లో దారుణం

## బాలికలపై లైంగిక వేధింపులు

- జీతాలివ్వకుండా ఇబ్బందులు
- 72 మంది ఒడిషా లేబర్‌తో వెట్టిచాకిరీ
- ఒడిషా సీఎంఓకు ఫిర్యాదు చేసిన కార్మికులు
- అక్కడి నుంచి సంగారెడ్డి కలెక్టర్‌కు ఈ-మెయిల్
- విచారించిన లేబర్ అధికారులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటుకబట్టీల్లో దారుణం జరి గింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం దర్గాతండాలో ఇటుకబట్టీ నిర్వహించే యజమాని దాష్టీకానికి ఒడిషా కార్మికులు బలిపశువులయ్యారు. కార్మికులతో వెట్టి చేయిస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బాలికలపై లైంగిక వేధింపు లకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. చైల్డ్ ప్రొటక్షన్, కార్మిక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గా తండాకు చెందిన సర్పంచ్ ఎస్‌ఆర్‌కే బ్రిక్స్ పేరిట నిర్వహించే ఇటిక బట్టీల్లో పనిచేసేందుకు ఒడిషాకు చెందిన 72 మంది కార్మికులను తీసుకొచ్చారు. ఏడు నెలలుగా బట్టీల్లో పనిచేయిస్తు న్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు జీతాల్చకుండా యజమాని ఇబ్బందుల కు గురి చేశారు. ఇటుక బట్టీల్లో పనిచేసే కుటుంబాల్లో మైనర్ పిల్లలు కూడా ఉన్నారు. వేతనాలివ్వమేమని కాకుండా మైనర్ అయిన ఆడపిల్లపై లైంగిం కగా వేధింపులకు పాల్పడటంతో విసుకు చెందిన కార్మికులు ఒడిషా సీఎంఓకు ఫిర్యాదు చేశారు. కార్మికుల ఫిర్యాదుకు స్పందించిన ఒడిషా అధికారులు.. తెలంగాణ రాష్ట్ర సీఎస్, కార్మిక శాఖ అధికారులకు మెయిల్ రూపంలో ఫిర్యాదు చేశారు. దీంతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌కు రాష్ట్ర అధికారుల నుంచి మెయిల్ వచ్చింది. వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా లేబర్ అధికారులు, స్త్రీ సంక్షేమ, చైల్డ్ ప్రొటక్షన్ అధికారులు యాదయ్య, రత్నం, నవనీతతో పాటు నారాయణఖేడ్ పోలీసులు బుధ వారం ఉదుకుబట్టే వద్ద విచారించారు. ఒడిషా కార్మికులు కలిసి యజమాని పెట్టిన ఇబ్బందుల గురించి ఆరా తీశారు. జీతాలివ్వకుండా ఇబ్బందుల కు గురి చేయడం, బెదిరించడమే కాకుండా ఏడుగురు బాలికలపై లైగిక వేధింపులకు పాల్పడినట్లు కార్మికులు వివరించారు. విచారణకు వచ్చిన అధికారుల ముందు బాధిత కార్మికులు గోడు వెళ్లబోసుకున్నారు. కార్మికులు చెప్పిన వివరాలను వరిశీలించిన అధికారులు ఎస్‌ఆర్‌కే బ్రిక్స్ ఇటుకబట్టిని సీజ్ చేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నవనీత ఫిర్యాదు మేరకు ఇటుకబట్టి యజమానితో పాటు మరో ముగ్గురిపై బాల కార్మిక చట్టాల ఉల్లంఘనతో పాటు లైగిక వేధింపులకు సంబంధిం చిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇటుకబట్టిలో పనిచేస్తున్న 72 మంది కార్మికులిద్ద అధికారులు ఒడిషాకు పంపారు.


**HDFC BANK**
We understand your world

విక్రయిస్తే కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు దీని యొక్క ఒక రాంగారులయం : బ్రిటిష్ పోస్టల్‌ఆఫీసు మెనేజ్‌మెంట్ ఎట్ సెంటిమెంటు బ్యాంక్ లిమిటెడ్, మొదలి అంతస్తు, ఎ-వింగ్ విక్టో క్వాడ్రస్, కంజుమార్గ్ (ఈస్ట్), ముంబయి-400 042.

**మెసర్స్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టిన సెక్యూరిటీల అప్రయోజనకరమైన వేలంపాటకు సంబంధించిన ప్రకటన**

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయడ మేమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ సౌకర్యాలు/సెక్యూరిటీలపై ఏవరిద్దాల్లేని రుణంలో కొంత భాగాన్ని చెల్లించడంలో సంబంధిత దిగువ వివరంగా చూపబడింది.

లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా సెంరన్ సెంటిమెంట్ ఎన్‌పిఎగా వర్గీకరించబడింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుండి అనేక నోటీసులు పంపడం జరిగింది, దురదగా దిగువ చూపబడిన తేదీల్లో నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7 రోజులలోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ గడువు లోపుగా మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఇక్కడ పేర్కొన్న వివరాల ప్రకారం సెక్యూరిటీలను విక్రయించవచ్చును.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలంకావడం వలన మరియు విఫలంకావడంవల్ల కూడా లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు తగ్గ పాత్రంగా పరిగణించడం మేరకు **23, ఫిబ్రవరి,2023** లోపు బకాయిలను చారణ్యమని లేనందరి ఖాతాదారులకు/రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు రుణగ్రహీతలకు తెలియజేయున బ్యాంక్ ఎ (1) రోజ్‌లోపు పరదు సెక్యూరిటీలను వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తిగల వ్యక్తులందరూ బ్యాంక్ వారి అందుబాటిన కొనుగోలుదారుల వివరాలతో తనఖాపెట్టిన సెక్యూరిటీల వివరాలతో ఈ ప్రకటన ప్రచురించిన 7 రోజులలోపు తమ బిడ్డింగ్ ధరలను బ్యాంక్‌కు వారి ఆల

# హైదరాబాద్ అద్భుత నగరం

- ఆసియాన్ మీడియా ప్రతినిధుల ప్రసంశ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ నగరం అభినవ వసతులతో అద్భుతంగా ఉందని ఆసియాన్ దేశాల మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. ఇక్కడి వసతులు, ఆతిథ్యం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను తమ ఇండియా పర్యటన షెడ్యూల్‌లో భాగం చేసుకోవాలని యువతకు సూచిస్తామని చెప్పారు. ఆసియాన్-ఇండియా మీడియా ఎక్స్‌చేంజ్‌లో భాగంగా మియన్మార్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, ఇండోనేషియా, బ్రూనై, ఫిలిప్పిన్స్, మలేసియా దేశాలకు చెందిన 17 మంది జర్నలిస్టుల బందం రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి పర్యటిస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా వారు హైదరాబాద్‌లోని పలు పారిశ్రామిక, చారిత్రక, వాణిజ్య ఆర్థిక సంస్థలను సందర్శించారు. ఆసియాన్ మీడియా పర్యటనను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయం చేసింది. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన పర్యాటక బస్ ద్వారా వారిని సదుపాయం కల్పించారు. ఆసియన్ సెక్రెటరియట్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్ పత్తియా టెన్‌ఫ్యూంగ్ ఆధ్వర్యంలో ఈ బందం పర్యటనలో భాగంగా ఆదివారం సాయి ప్రసాదాలయంలో హైదరాబాద్ బౌటర్ రింగ్ రోడ్డు పచ్చదనంతో ఆహ్లాదకరంగా వున్నదని వారు పేర్కొన్నారు. బుధవారం ఈ బృందం శంషాబాద్ విమానాశ్రయం నుంచి సింగపూర్ ద్వారా ఆసియన్ మీడియా ప్రతినిధులు ఆయా దేశాలకు తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఆసియన్ మీడియా ప్రతినిధులను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు బి. రాజమౌళి సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వారికి వివరించారు. తమ పర్యటనలో భాగంగా ఈ బృందం షామీర్‌పేటలో జరిగిన నాల్గవ ఆసియన్-ఇండియా యూత్ సమ్మిట్‌లో పాల్గొన్నది. నగరంలోని పలు ప్రాంతాల్లో వారు పర్యటించారు. భారత్ బయోటెక్‌ను సందర్శించి, ఫార్మా రంగంలో హైదరాబాద్ సాధించిన ప్రగతిని, వ్యాపార నియంత్రణకు తయారు చేస్తున్న వాక్సిన్ గురించి తెలుసుకున్నారు. నేషనల్ పోలీస్ అకాడమీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, శిల్పారామం, సోలార్‌లంగ్ మ్యూజియం, చార్మినార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. పర్యటన గుర్తుగా కొన్ని వస్త్రాలు, ఆలంకరణ వస్తువులను మీడియా ప్రతినిధులు కొనుగోలు చేశారని సమాచార, పౌరసంబంధాల శాఖ తెలిపింది.

# తెలంగాణలో మీ ఆటలు సాగవు

## ఆర్ఎస్ఎస్, బిజేపీ వికృత రాజకీయ క్రీడ

- విలేకరుల సమావేశంలో స్పేచ్ఛ జేపిసీ కన్వీనర్ టి.రవీష్
- భయపడేదిలేదు : రెండ్ల రాజేష్
- చందా ఇవ్వలేదనే దాడి : టీచర్ మల్లికార్జున్

నవతెలంగాణ-సిటీబ్యూరో

'నాస్తికులు, వామపక్షవాదులు, అభ్యుదయ వాదులు, ప్రశ్నించే వారిపై దాడులు చేసి, హత్యలు చేసి అరికారంలోకి రావడానికి బిజేపి కుట్రలకు కాదు. పోరాటాల గడ్డ.. తెలంగాణ అడ్డా.. ఇక్కడ మీ ఆటలు సాగవు' అని స్పేచ్ఛ జేపీసీ కన్వీనర్ టి.రవీష్ హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టీపీఎస్‌కేలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీదాల్ ప్రాయాయం ఉంటే చట్ట ప్రకారం వెళ్లాలి తప్ప చట్టాన్ని చేతిలోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. కర్ణాటక, ఉత్తర భారతదేశం తరహాలో తెలంగాణలో అధికారంలోకి రావడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, మతోన్మాద సంస్థలు దాడులకు పాల్పడుతున్నాయని మిమర్శించారు. కుట్రపూరితంగా దాడులు చేసి, మతోన్మాద గొడవలకు దారి తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనను ఎదురించి విజయం సాధించిన గడ్డ ఇది అని, సమ్మక్క సారక్క పుట్టిన గడ్డ అని అన్నారు. ఫైర్ నరేష్ వెంట తిరిగే వారి మీద కూడా దాడులు చేస్తున్నారని, దళాలుగా ఉన్న పాటలే పాడుతున్న రెండ్ల రాజేష్‌పై దాడి చేశారని, మాకు సరస్వతి దేవతలు లేరు, వారు మాకు చదువు చెప్పరేమో, మాకు చదువు చెప్పింది సావిత్రి బాయిపూలే' అన్న మల్లికార్జున్‌పైనా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల పక్షపాత ధోరణి అవలంబిస్తూ, బాధితులపైనే కేసులు పెడుతున్నారని, ఈ విషయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బాధితులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. మనుస్మృతి మళ్లీ తెచ్చి హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని, 18వ తేదీ భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆయన పారం జహిరంగంగా రాష్ట్ర వ్యాప్తంగా చెబుతామని, ఎవరు అడ్డుకుంటారో చూస్తామని సవాల్ విసిరారు.

కోకన్వీనర్ రూస్‌ఫీ(పీడీజబ్బూ) మాట్లాడుతూ.. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడులు పెరిగాయన్నారు. (ప్రేమ పెండ్లీలు చేసుకున్నవారిపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీ సంస్కరతకు సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ములేక భౌతికదాడులకు పాల్పడుతున్నాయన్నారు. అడ్వకేట్ సురేష్ మాట్లాడుతూ.. దేశంలో ఆజాదీ నినాదం మతోన్మాదం గుండెల్లో రైళ్లు పరుగెత్తించిందన్నారు. ఫైర్ నరేష్, మల్లికార్జున్, రెండ్ల రాజేష్ ఘటనల్లో పోలీసులు ఉద్దేశపూర్వకంగా బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారని మిమర్శించారు.

### భయపడేదిలేదు..

రాజ్యాంగబద్ధమైన పోరాటాలకు ఆటంకాలు కలిగిస్తున్నారంటే, రాజ్యాంగం లేనప్పుడు ఈ మతోన్మాదులు ఎంత రెచ్చిపోయారో అర్థం చేసుకోవాలని సమత సైనిక్ దళ్ తత రెండ్ల రాజేష్ అన్నారు. (ప్రశ్నించే తత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, కానీ.. ఎవరో భయపడితే భయపడే వ్యక్తి కాదన్నారు.

### చందా ఇవ్వలేదనే అభ్యుమ: టీచర్ మల్లికార్జున్

సరస్వతి మాతను నమ్ముకుంటే చదువు రాదు. విదేశాల్లో సరస్వతి మాత ఉంది? వారికి చదువు రావడం లేదా? మిమ్ములి మీరు నమ్ముకోవాలి.. చప్పుడే నాలుగు నెలల కింద అన్న మాటను అప్పుపెట్టుకుని, వినాయక చందా ఇవ్వలేదని నాపై దాడి చేసి, బలవంతంగా పూజలు చేయించారు' అని కోటగిరి టీచర్ మల్లికార్జున్ అన్నారు. ఈ సమావేశంలో స్పేచ్ఛ జేపీసీ కోకన్వీనర్లు కోల జనార్దన్, బొల్లి ఆదారాజు, పూలే సోషెన్ ఇంగ్లీష్ సంఘం నాయకులు రషీద్ ద్రావిడ, ఎఐఎఫ్‌బ నగర కార్యదర్శి ఆశోకరెడ్డి, పీఓఎస్‌యూ నేత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3కి 3.83 లక్షల దరఖాస్తులు : టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -3 పోస్టులకు 3,83,537 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాటి సమర్పణకు ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అవకాశముందని తెలిపారు. 1,363 గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.


**pnb Housing Finance Limited**

రిజిస్టర్డ్ ఆఫీస్: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23357171, 23357172, 23705414, Website: pnbhousing.com
బ్రాంచ్ ఆఫీస్: 4వ అంతస్తు, హర్ష ఇంపీరియల్ కాంపౌండ్, పైల్, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

తేదీనాటికి సవరించిన నెక్కున్‌టైటి ఇంట్రస్ట్ (ఎఫ్‌ఏక్యూనుంటి) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదవగల నెక్కున్‌టైటిఎస్ & దెనర్‌స్టిప్తన్ ఆఫ్ ప్రైవెన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ రూలు, 2002 యొక్క రూల్ 3 యొక్క నెక్కున్ 13(2) క్రింద నోటీసు

నేమను, నెక్కున్‌టైటిఎస్ & దెనర్‌స్టిప్తన్ ఆఫ్ ప్రైన్సియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ రూలు, 2002 (ఇమఁపిలు 'రూల్స్'గా పేర్కొనబడును) మ హైదరాబాద్ శ్రీకాంత్ ఆఫీస్ ఉ అంతస్తు హర్ష ఇంపీరియల్ కాంపౌండ్, పైల్, రోడ్ నెం.2, హైదరాబాద్-500034 యొక్క ఫ్రీ ఆథరైజ్డ్ ఆఫీసర్ 13వ నెక్కున్ 13(2) క్రింద కలిగిన అధికారములను ఉపయోగించుకొని మెసర్సు ఆహ్లాదా ఇంజనీర్స్ లిమిటెడ్ (ఇమఁపిలు 'రుణగ్రహీత'లు) మరియు మెసర్సు కొండాపూర్ ఎస్టేట్స్ లిమిటెడ్ (ఇమఁపిలు 'హామీదారు') మరియు మెసర్సు కోదండరామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట

సంపాదకీయం

# గిరిజన గోసు...

'రాష్ట్రంలో గిరిజనాభ్యుదయం..', 'బడి ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్గమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కనబడుతున్నాయి.

**ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి బతుకుల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అనే చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం.**

విద్య వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు సైతం పైపైకి ఎగబాకుతాయి. కానీ బడ్జెట్‌లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక అటవీ ప్రాంతాల్లోని గిరిపుత్రుకుల సంగతి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్సు రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్సయింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అవిద్య బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇవ్వటికీ ఆ జిల్లాలో ఆసలు బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.89,838 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. 2014-15లో వారికోసం రూ.4,539 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అన్న చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎస్టీల నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సిసలైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం (ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కారు ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వానీనత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అట్టడుగున ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎలాంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అవి సత్ఫలితాలనిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలోనే ఎస్టీలు, ఎస్టీల అభివృద్ధి కోసం ఠహేతుకమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించుకోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్లుగా... 'గిరిజనాభ్యుదయం..' సార్థమవుతుంది. లేదంటే మన రాతలు రాతలుగానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

# 'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

**షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురకొస్తుంది. ఆశయం కోసం అంతిమమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి మార్గం కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మత గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల అసాధారణమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి.**

ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులున్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేల్కొలుపులూ ఉంటాయి. అలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇప్పుడిది 'ఎరపుస్తక దినోత్సవం'. ఎరువంటే విష్ణవ విస్ఫోం. మార్పునకు సంకేతం. వుస్తకాలలో ఎరువు వుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది పుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర పుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న ఆశీవ ప్రజాసీకపు ఆలోచనల అనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అనలు కారణాలేమిటో తెలిపి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యాన్వేషణ ద్వారా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా నిర్వహించుకొంటూ సామూహిక పఠనం చేపడు తున్నారు. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహోన్నత ఆశయంతో ఈ పఠన దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భవ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చైతన్యాన్ని అందించడం ఈ ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి సిద్ధాంత పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో వుస్తక రూపంలో ప్రపథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరువున ఈ ప్రణాళికను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు చేసిన పోరాటంలో ప్రణాళికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాఖ్యానించటం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి వుస్తకం ఇది. ఈ ఒక్క వుస్తకం ఆశీవ శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగుపాటు ధ్వనించింది. ఆ వుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ భవిష్యత్తును వెలుడించాయి. కానీ అది కేవలం 23 పేజీల వుస్తకం మాత్రమే.

'కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పొట్ట పిట్టి చూపించింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అసమవ్యతలను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణను, ఒక కొత్త ఆశను ఆశీవ జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించు కోవటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలో చదువుకోవటానికి, విజ్ఞాన పొందటానికి, వరుసగా సంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్ట్‌వర్డ్ వుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతిని చిన్నగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఆ దుసుకటి రోజును ఎర పుస్తక పఠనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్లుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు.

కె ఆనంద్‌చారి

టునీషియాలో ఛోక్రీ బెలాయిద్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరియ ఫ్రాంకోను, జోర్డాన్‌లో నాహెద్ హటర్‌ను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రపథన సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లిషర్స్) ఐయూఎల్‌పి ఆధర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిరపహించాలని పిలుపునిచింది.




మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరించిపోతున్నది. జర్నలిస్టుల మీద, రచయితల, కవుల మీద, కళాకారుల మీద, సినిమాల మీద, కళారూపాల మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మాద దానికి ఆనరాగా నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నపుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. బురదలో బొర్లమని సెలవిచ్చింది. ఇప్పుడు గోవును కౌగిలించుకొమ్మని ఆదేశించింది. పీటర్సన్‌లకి వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇప్పుడిక మౌనాన్ని వీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్ డేను పురస్కరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయన చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి జీవితాలను, వారి ఆలోచనలను, అనుభవాలనూ చదవాలి. ప్రేరణనూ స్ఫూర్తినీ పొందాలి.

ఈ ఫిబ్రవరి 21న రెడ్‌బుక్‌డేను భగత్‌సింగ్ ఆలోచనను జేబితాల్సి అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకాలను కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచన అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోను అగ్రగణికి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనపరులలో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాని కలిగి ఉన్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఎందరో సహచరులకు మన దేశంలో గల బ్రహ్మణ్యవాదుల పేరు ప్రతిష్ఠలను రకరకాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసపరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని సెప్టెంబర్ విప్లవ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్ర్యమూ వారసత్వమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించు కోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధ లతో, అసత్యాలతో చరిత్రను నిర్మించలేరు. స్వాతంత్ర్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలను మనకం చేయాల్సిన అవసరం నేడున్నది.

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురకొస్తుంది. ఆశయం కోసం అంకితమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి సాధన కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మతం గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల అసాధారణమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి. ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని ఆయన అంటారు. ప్రజలు మన్సుతిన్న పాములా పడివుండేట్లు జీవించుటకూ అలా తమ వర్గాలను విజ్ఞ జీవితంలో సమర్థుల చేతుల్లో పావులా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని విరియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశక్తత వల్లనే సృష్టింపబడిందని, తన చుట్టూ వున్న సమాజ చాతావరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అధీనంలో ఉంచుకోవడంలో విఫలమైనవుడు దేవుడు మానవునికి ఒక ఉపయోగకరమైన సాధనం కాగలదు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబరిచారో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీలి. ఆయన ఉగ్రవాద చర్యల నుండి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా వుస్తకాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైన తనకు లభ్యమైన గ్రంథాలన్నింటిని అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనూ సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరుల చేత చదివించడమూ చేశాడు. "సిద్ధాంత అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది" అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్ను, కళలన్ను మంచి అభిరుచి. మంచి హాస్యప్రియుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ పీరుని జీవన గమనాన్ని చూసి, ఆతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వుస్తకం భగత్‌సింగ్ జీవితాన్ని అనతి ఆలోచనలను ఎంతో అద్భతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా విప్లవ పీరుని చదవడం మహోత్తేజాన్ని అందిస్తుంది. మతతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనల ప్రబలుతున్న సందర్భంలో సాత్వంత్ర సమరయోధులు, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగతమవుతుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన ఆచరణకు సూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యంలో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవడం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయన చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ జీవిత, ఆలోచనలు మనకి అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చ్ 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవితం భగత్‌సింగ్‌ది. మన ఆచరణకు ఆలోచనకు పదును పెంచుతుంది. ఇదొక ఆధ్యయనోత్సవం కుట్రలపై కుటిల తాల్పాలపై, అబద్ధాలపై, అసత్యాలపై చేసే అక్షర యుద్ధం. ఫుస్తకం చదివేవి చదువకోనేమే కాదు, సమాజ చుక్షణాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

రచయిత: 9948787660




# వార్తలందు ధరణి వర్తిల్లు

కె శాంతారావు
9959745723

**శిష్యుడు:** చూశారా చూశారా గురువుగారూ.. 'నవిప్రోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇప్పుడిక కేంద్రం సరసాన ఏబీవీ వార్తా సంస్థపైనే ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తుంది. పైగా అవి దాడులు కాదు ఉత్తుత్తి సర్వేలే అని అబద్దాలు ఆడుతుంది. ఎంతనాటకం?

**గురువు:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడి గందరగోళానికి లోనవుతున్నట్లు నీ మాటలే చెపుతున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతలైనా ప్రజల మేలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాల్సిందే.

**శిష్యుడు:** ఈ ఐటీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

**గురువు:** ఇందులో రహస్యం ఏముంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై సుప్రీంకోర్టు ప్రధాని మోడీకి క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇప్పుడు ఇలా అధాబాబు... ఆదీ ఒక విదేశీ వార్తా సంస్థ, ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీజేపీ మండిపోతున్నది.

**శిష్యుడు:** పుడు మీద కారం చల్లినట్లు ఉంటుంది కదండీ.

**గురువు:** వేరే చెప్పాలా. 'ఇండియా', ది మోదీ క్వశ్చన్ పేరిట రెండు భాగాలుగా బీబీసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కల్పితంగా మోదీ పాత్ర ఉందని బీబీసి తేల్చేసింది. మోదీ గూడుపుఠాణి, గూడుకట్టిన మత విద్వేషాన్ని నిర్ధంరంగా ఎండగట్టింది. ఇది తట్టుకోలేనే ఇప్పుడీ దాడులు. ఇంతకు ముందు ఈ బీబీసి డాక్యుమెంటరీలను ట్విటర్ వంటి వేదికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.

ఆయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి పప్పులేవీ ఉడకవని తర్వరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధించలేదు, హెచ్చరికలు చెప్పారిట్లన కొద్దీ. వాటిని సామూహికంగా చూడటం యావ హక్కుగా భావించింది ప్రజాసీకం. ముఖ్యంగా విద్యార్థిలోకం, దిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోదీకి ప్రతిచనాలు విసిరింది.

**శిష్యుడు:** ఆ.. ఆ.. ఇంత తతంగం జరిగిందా గురువుగారూ...

**గురువు:** లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధరణలు జరిగాయి. (ప్రగతీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇప్పుడు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోదీని నిట్టనిలువునా బోనులో నిలబెట్టి దోషిగా చూడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రక్క మోదీ ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం అంతా పటాపంచలైంది.

**శిష్యుడు:** అదా సంగతి.

**గురువు:** శిష్యా! మనం ఎప్పుడూ మీడియానను రెండు విధాలుగా చూడాలి ఉంటుంది. ఒకటి పాలకవర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వేసేరుతో జరుగుతున్న ఈ దాడుల్ని భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికారపార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియాను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. అలాగే జర్నలిస్ట్ ప్రొటక్ట్ కమిటీ, పిపోర్స్ వితౌట్ బోర్డర్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ దాడుల్ని తప్పుపడుతున్నాయి.

**శిష్యుడు:** కోతిపుండు బ్రహ్మ రాక్షసి అయిందన్న మాట.

**గురువు:** అన్నమాట కాదు. ఉన్నమాటే. అంతలేసి అదాని ఆర్థిక మహకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని ప్రక్ష మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు లెబుపల బీజేపీ ప్రభుత్వం మరోప్రక్క ఇలా బీబీసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విపక్షాలపైనా, మీడియాపైనా ఇలా కక్షపూరిత దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి, ప్రశ్నించాయి.

**శిష్యుడు:** ఆలానా గురువుగారు. చెప్పండి.. చెప్పండి..

**గురువు:** ప్రజా తంచుకుండలో దెబ్బలకు కొదవా అన్నట్లు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించడాన్ని ఇప్పుడు యావత్ ప్రపంచం సున్నగా తిలకిస్తున్నది. మోదీ కతంకిత చరిత్రలో ఈ బీబీసిపై దాడి మరో నిరంకుశ పర్వం అయింది.

**శిష్యుడు:** ఎలా.. ఎలా... ఎలా...

**గురువు:** బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బీబీసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేండ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచ మంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బీబీసికి ఉన్నారు. ఏడేళ్లలో లేనంతగా మన దేశంలోనే ఆరున్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూ ఉన్నది. బీబీసిలో ప్రచారమైంది నిజమైన నిఖార్సైన వార్త అనే అభిప్రాయం ఎల్లెడలా ఉన్నది. అందుకే సత్య నిష్ఠ గలిపుట్లు ఏనాటి నుండో ఒక లోకోక్తిగా ఉటంకిస్తున్నారు.

**శిష్యుడు:** ఏమని?

**గురువు:** 'వార్త లందు ధరణి వర్తిల్లు' అని.

# గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.బి. (ఐడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. ఈ కంపెనీ అధికారికంగా వసూలు చేయవలసిన దాని కంటె రెట్టింపు రుసుం ఎంత్ర తరబడి వసూలు చేసింది. దీనికి వ్యతిరేకంగా కీర్తిశేషులు గోవింద్ పందరీనాథ్ పన్సారే ఉద్యమాలు నడిపారు. ఎన్.డి.పాటిల్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి టోల్ గేట్ రుసుమును ఆపడంలో ప్రధాన పాత్ర పోషించారు.



సంగీరెడ్డి హనుమంతరెడ్డి

ప్రపంచీకరణ అమలులో భాగంగా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మహారాష్ట్రలో బీజేపీ-శివసే

## క్యారెట్ మెంతి కూర

**కావల్సిన పదార్థాలు:** నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు – రెండు కప్పులు, మెంతి ఆకులు – రెండు కప్పులు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి – ముక్కలు – టీస్పూను, వెల్లుల్లి తురుము – టీస్పూను, పసుపు – పావు టీస్పూను, ధనియాల పొడి – రెండు టీస్పూన్లు, ఉప్పు – తగినంత.

**తయారు చేసే విధానం:** కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్ల పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుంటుంది.



## మినపప్పు కూర

**కావల్సిన పదార్థాలు:** పొట్టు మినపప్పు – కప్పు, పెరుగు – అరకప్పు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, కరివేపాకు – రెబ్బ, పచ్చిమిర్చి – పేస్టు – టీస్పూను, అల్లం పేస్టు – అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము – రెండు టేబుల్ స్పూన్లు.

**తయారు చేసే విధానం:** పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము చేర్చి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. రోటీలలో తింటే ఇది చాలా బాగుంటుంది.

**విటమిన్ - ఎ**

ఎముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగక్ష, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.



# విటమిన్లు మెండుగా

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

## అరెంజ్ పోహా

**కావల్సిన పదార్థాలు:** అటుకులు – కప్పు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – రెండు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, ఆవాలు – అరటీస్పూను, కరివేపాకు – రెబ్బ, పసుపు – పావు టీస్పూను, కారం – టీస్పూను, నూనె – టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ – ముప్పావు కప్పు, ఉప్పు – తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్లు.

**తయారు చేసే విధానం:** అటుకులను రెండుసార్లు కడిగి నీళ్ల పోయేలా జల్లీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దింపిన తర్వాత ఐదు నిమిషాలాపాటు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండ్రుద్రాక్షతో అలంకరించాలి.

**విటమిన్ - సి**

ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

## పుట్టగొడుగుల కూర

**కావల్సిన పదార్థాలు:** పుట్టగొడుగులు – పది, నూనె – మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క – ఒకటి, జీలకర్ర – అర టీస్పూను, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం – వెల్లుల్లి పేస్టు – టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు – రెండు, పసుపు – అర టీస్పూను, గరం మసాలా పొడి – అర టీస్పూను, ఉప్పు – తగినంత, నీళ్ల – సరిపడా, జీడిపప్పు పేస్టు – పావు కప్పు, కొత్తిమీర తురుము – రెండు టేబుల్‌స్పూన్లు, కసూరిమేథి – అరటీస్పూను.

**మసాలా పొడికి:** ధనియాలు – టీస్పూను, జీలకర్ర – అర టీస్పూను, మిరియాల పొడి – పావు టీస్పూను, ఎండుమిర్చి – నాలుగు.

**తయారు చేసే విధానం:** ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తర్వాత టమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. దీంట్లో పసుపు, గరం మసాలా పొడి, ముందుగా తయారుచేసి పెట్టుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి ఉడికించాలి. ఇప్పుడు పుట్టగొడుగు ముక్కలు వేసి వేయించి పైన మూతపెట్టాలి. తర్వాత కప్పు నీళ్ల పోసి, జీడిపప్పు పేస్టు వేసి బాగా కలుపుతూ ఉడికించాలి. మూతతీసి పుట్టగొడుగు ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరిమేథి వేసి బాగా కలిపితే బాగుంటుంది.

**విటమిన్ - బి**

నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కిచెన్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

**విటమిన్ - డి**

ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, క్యాట్‌ఫిష్, అల్బిన్‌పప్పులు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది.

## పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట అలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కావడంలు మలబద్ధకం ఏర్పడుతుంది. ఆటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏవి ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా చౌకగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం సమస్యను నివారించగలుగుతాయంటున్నారు.

**మలబద్ధకం నుండి ఉపశమనం:** మలబద్ధకంతో బాధపడేవారు అల్పాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను అధిగమించేందుకు కూడా ఇది మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. అదనంగా ఇందులో విటమిన్లు, కాల్షియం, ఫినిజాలు కూడా ఉన్నాయి. అరటిలో బరన్, విటమిన్లు, ఫైబర్ ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు ఆల్పాహారం సమయంలో ఈ రెండు ఆహారాలను తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.

**పెరుగుతో కలిపి తింటే:** అరటిపండ్లు తినడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. ఆల్పాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయంట. అవేంటంటే మచ్చాం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కుట్లు, వఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నముంటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

## సహజ మెరుపు కోసం



సరిగ్గా ఏడైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నప్పుడే అలసట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీవీ ఇదే వరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో..

- వేప పొడిలో తగినన్ని గులాబీ దీటిని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొటిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికో లోతైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి విహీనంగా తయారవ్వతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొబ్బరి లేదా బాదం నూనెను మునికితే, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయిశ్చరైజరిని రాస్తే సరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి రెండు చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నచ్చిన పండు లేదా టొమాటోగానీ, ఆలూ రసం కానీ పట్టించి ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే.

# కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తా' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

ఆలయ విస్తరణకు సేకరించాల్సిన భూములు, సంబంధించిన అంశాలపై లోకేషన్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలకుపైగా సమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపుదిద్దుతామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. పక్షం రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాట్‌రోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా ఫునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడతారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, ప్రభుత్వ చీఫ్‌విప్ భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ సహా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో ప్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది ప్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం ఇదే ట్రాక్‌పై ప్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రమాదంతో తెగిన రైలు పట్టాలు**

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు యంత్రాలను తీసుకొచ్చి పట్టాలకు హంటూహుటిన మరమత్తులు చేపడ్తారు. విద్యుత్, ఇంజనీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్ కమర్షియల్, ఆర్పీఎస్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనులకే నిమగ్నమయ్యారు. పట్టాల మరమ్మత్తు సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పూర్తిగా దర్యాప్తు చేసిన తర్వాతే వెల్లడిస్తామని జీఎం తెలిపారు. కీసర ఆర్పీఎఫ్, ఘట్‌కేసర్ తహసీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీసీపీ జానకీ, ఘట్‌కేసర్ సీఐ ఆశోక్ రెడ్డి వనులను పర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పట్టాల పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి వరకు వనులు కొనసాగే అవకాశం ఉంది.

# బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

**రిషి సునాక్ సుందరి అత్యంత పేలవం..**

ఐటీ దాడులపై బ్రిటిష్ ప్రభుత్వం, ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించిన తీరును కూడా ఎన్.రామ్ తప్పబట్టారు. బ్రిటిష్ ప్రభుత్వం, రిషి సునాక్ స్పందన అత్యంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఈ విధంగా స్పందించటం చాలా కొత్తగా ఉందన్నారు. "ఆత్మగౌరవం కలిగిన ప్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఆపేంచిని స్పందన రాలేదు. మోడీ సర్కార్ చర్యపై ఆందోళన వ్యక్తం చేస్తుందని అంచనావేశాను. రిషి సునాక్ చాలా కురచగా కనపించారు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. ఈ పరిశీలన సోదాలు కాదు, సర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

**మనకేం అరోపణలు..**

"ఈ ప్రకటనలో పేర్కొన్న ఆరోపణలు ఏకపక్షం. సరైన ఆధారాల్లేనివే. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయటం తప్ప ఇందులో (బీబీసీ ఆరోపణల్లో) సారాంశం లేదు. విచారణలో నిలబడేవి కాదు. గతంలోనూ ఐటీ చేసిన ఏ ఆరోపణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు సంబంధముంటా? అన్న ప్రశ్నపై మాట్లాడుతూ, "స్పష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభిప్రాయం అదే. ప్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది స్పష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిర్వహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ ప్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని ప్రధాని మోడీ చెప్పుకుంటున్నారు. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

## రెండో రోజూ ఐటీ సోదాలు

● అధికారుల ప్రశ్నలకు సమగ్ర సమాధానమివ్వండి : సిబ్బందికి బీబీసీ సూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాల్లో బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. ప్రస్తుతానికి వీటిని ఐటీ సర్వేగా దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. వన్ను ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో సర్వే నిర్వహిస్తున్నా మని ఒక ప్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. ఈక్రమంలో బీబీసీ తన సిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు సిబ్బంది అంతా సహకరించాలని, వారు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని సూచించింది. తీవ్రభాషలు గురించి అడిగిన ప్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంవారు కార్యాలయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచి పనిచేయాలని చెప్పింది.

అలాగే ఈ సర్వే గురించి సామాజిక మాధ్యమాల్లో సుందరించవద్దని ఇప్పటికే సిబ్బందికి సంస్థ సూచన చేసింది. గోద్రా మారణకాండ వెనుక ఉప్పటి గుజరాత్ సీఎం నరేంద్రమోడీ ప్రమేయం ఉందంటూ 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా ప్రసారం చేయరాదు..అంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేపట్టింది.

# త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం అదానీ-మోడీల బంధాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, ఎస్‌బీఐ నుంచి అదానీ సంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీసుకుని.. కృత్రిమ లాభాలు చూపించే ప్రయత్నం చేశాయని, దేశ సంపదను దోపిడీ చేయడమూ దేశం కోసమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని భూని చేయడానికి ప్రయత్నించిన ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. జడే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అండదండలతో బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఒకపక్క మోడీ ప్రతిష్ట రోజు రోజుకీ దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరలిచేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇన్ని దౌర్జన్యాలు, ఆగ్రుందు ధ్వంసం చేసిన, హత్యలు, లైంగికదాడులు చేసినా ఆశ్చరి ప్రజలు, కార్యకర్తలు ఎర్రజెండానే వదలలేదన్నారు. వారి నుంచి ఆ స్ఫూర్తిని మనమూ పొందాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహారావు మాట్లాడుతూ.. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 వేల సీపీఐ(ఎం) ఆఫీసులను ధ్వంసం చేసిందన్నారు. 600 మంది కార్యకర్తలను హత్య చేయించిందన్నారు. అంతేగాక ఆ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఐ(ఎం) నేత మాణిక్ సర్కార్‌పై దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. మహిళలపైనా ఎన్నడూ లేని విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత నిర్భంధంలోనూ అక్కడి ప్రజలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజాసమస్యలపై పనిచేస్తున్నారన్నారు.

నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ, మోడీ దౌర్జన్యాలు, అరాచకాలను ఎదుర్కోవాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఇది మంచి పరిణామమేనని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపైనా తాము పోరాడుతున్నామని చెప్పారు.

నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ హిండెన్ బర్గ్ నివేదిక, అదానీ అక్రమాలతో అబాసుపాలవుతున్న తరుణంలో ప్రభుత్వం దాడుల అరాచకాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.ఏ.శ్రీనివాస్‌రావు, ఎం.మహేందర్, ఎం.వెంకటేష్, కె.ఎన్.రాజన్న, మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరణకు అవకాశముందన్నారు. మర్చి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

| అధికారి పేరు | హోదా | అంశం |
|---|---|---|
| జి.వెంకటేశ్వర్లు | ఎస్‌డీసీ | బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు |
| పి.సరోజ | ఏసీ(అడ్మిన్) | ఎన్నికల సామగ్రి |
| సంధ్య | జేసీ(కాంపిటేషన్) | మానవ వనరులు, సిబ్బంది నియామకం |
| పద్మజా | సీఎంహెచ్ | హెల్త్ కేర్ కార్యక్రమాలు |
| కె.నర్సింగ్‌రావు | దీఆఈ(ఐటీ) | ఐటీ కార్యక్రమాలు |
| శ్రుతిజెఓ | ఏసీ(యూసీడీ) | శిక్షణ కార్యక్రమాలు |
| సౌజన్య | పీడీ,యూసీడీ | శిక్షణ కార్యక్రమాలు |
| ఎస్.ప్రకాష్‌రెడ్డి | డైరెక్టర్, ఈవీడీఎం | మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రాన్స్‌ఫోర్ట్ |
| ఎండీ జయాఫుర్టీన్ | ఈఎన్‌ఎస్ | డీఆర్‌ఓస్, పోలింగ్ కేంద్రాలు |
| మురుకు అలీ | సీపీఆర్‌ఓ | మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ |
| బాషా | ఎస్టేట్ ఆఫీసర్ | 24/7 కాల్ సెంటర్ |
| మహేష్ కులకర్ణి | సీపీఓ | రిపోర్టులు, రిలీజ్‌లు |
| విజయభాస్కర్‌రెడ్డి | ఎలీడబ్ల్యూఎస్ | పోస్టల్ బ్యాలెట్ |

# అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పిఎస్ నరసింహులు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు పేర్కొన్నగా.. జే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మాసన రుక్షికి న్యాయవాది తీసుకెళ్లారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొన్న న్యాయస్థానం ఈ పిల్‌పైనా జే రోజున విచారణ జరువుతామని తెలిపింది.

# ఈ కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులు

● వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ కుబేర్‌లో బిల్లులు పేరుకుపోయాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) విమర్శించింది. వాటిని వెంటనే చెల్లించాని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సప్లిమెంటరీ బిల్లులు, పీఆర్సీ బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ ట్రెజరీలో ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల ఖాతాల్లో నగదు జమకావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు సమర్పించే సందర్భంలో వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ కాకున్నా ట్రెజరీలో ఆమోదం పొందింది కాబట్టి ఆ మొత్తాన్ని ఆదాయంలో చూపిం పన్

## కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని.. ఇకనైనా ఆ విధానాలు మానుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రెండో రోజు బుధవారం నల్లగొండ పట్టణంలోని స్టేజ్ ఎన్ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కొత్త ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టకపోగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తుందని, ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ల మీద అజమాయిషీ లేకపోవడంతో రాత్రికి రాత్రే ఉద్యోగాలు తొలగిస్తున్నారన్నారు. దేశంలో ఆధిక శాతం ఉన్న యువత అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రజాశిక లేదన్నారు. యువజన పునరోరేక విధానాలపై ఇతర యువజన సంఘాలను కలుపుకొని మార్చి నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఆదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. నల్లగొండ, ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఐటీ నిర్మాణపనులను వెంటనే పూర్తి చేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్, బుర్రిరుద్రిన్, గద్దల వెంకటేశ్, జగన్, శివవర్మ, వివిధ జిల్లాల కార్యదర్శులు ప్రవీణ్, శ్రీకాంత్, నవీన్, జావిద్, తిరుపతి, చింతల రమేష్, మద్దెల ప్రభాకర్, నాగబి ఉపేందర్, నల్లగొండ జిల్లా నాయకులు గుండాల నరేష్, జిట్ట రమేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కార్యవూడి రాము, ప్రసాద్,ఆమనగంటి వేణు, గర్ల్ కన్వీనర్లు సంధ్య, రేణుక, మమత పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిది అబద్ధపు ప్రచారం

- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో హంగ్ వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటిరెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ మీడియా సంస్థలపైన ఐటీ దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మీడియాను అణచివేతకు గురిచేయాలనే కేంద్రం ఆలోచన సరైంది కాదన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రాల్లో నెలకొన్న తాజా పరిస్థితిపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం లభించిందన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా సీఎం దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్రంలో అద్భుతమైన పథకాల అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సెస్సుల పేరుతో రాష్ట్రం నుంచి రూ.20 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. నిధుల విడుదలలో రాష్ట్రంపై వివక్ష చూపడాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

# 'ఎమ్మెల్సీ' ఫైట్..

**హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక**

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాణిక్‌రెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణిక్‌రెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నియమావళిని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల్లో 29,591 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజాసంక్షలను కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి, పీఆర్టీయూ నుంచి చెన్నకేశవరెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎస్టీయూ నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి సైతం తలపడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి, మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో బీజేపీ తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశేష సేవలు అందించే అవకాశాలుంటాయని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాణిక్‌రెడ్డి కోరారు.

### విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓటులో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్లో అధిక నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి కేరళ తరహాలో బడ్జెట్లో నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో విద్యావ్యవస్థ విలవిలాడుతోంది. లక్షల్లో వేతనం చెల్లించలేని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాణిక్‌రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

## పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

# చర్చలకు పిలవాలి

**జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)**

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. రేపటికల్లా రాహోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు మూడు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కార్మికులపై పనిభారం పెరిగిందని, ఉన్నట్టుండి గ్రామపంచాయతీల్లోనూ పునరుద్ధరించిన డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి పనికి భద్రత కల్పించాలన్నారు.

పాదయాత్ర ముగి సేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాదయాత్రలో బృంద సభ్యులు, యూనియన్ రాష్ట్ర ఆర్థికకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, నాయకులు పి.గణపతి రెడ్డి, తనికి మహేష్, పి.వినోద్ కుమార్‌తోపాటు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, పాలడుగు సుధాకర్, బై.సోమన్న, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకా రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, ఐద్వా రాష్ట్ర నాయకులు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొల్లం సత్తయ్య(55) అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న మరికొంత మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రమణమూర్తి ఘటనా స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొల్లం ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవ్ మోహన్, సమంత

## త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్నే ఆపకా..ఆగావే సాగక అంగుళికమా..జాలైనా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వ్యక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయిక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బుర పరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ప్రేమిను కళ్లప్రగించి చూసేంత గొప్పగా తెరకెక్కిస్తారని దైరెక్టర్ గుణశేఖర్. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లియర్‌గా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట విందుంటే ఓ ఎమోషనల్ ట్రిప్‌లో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, ఆర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గానూ ఆడియెన్స్‌కు ఆహ్లాదంగా ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతుంది రీ రికార్డింగ్‌ను బుడాపెస్ట్, హంగేరీలోని సింఫనీ ఐస్ట్రీషియన్స్ వర్క్ చేయటం విశేషం.

సమంత, దేవ్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రంలో డా.ఎం.మోహన్ బాబు, ప్రకాష్ రాజ్, మధుబాల, గౌతమి, అదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలక పాత్రలను పోషించారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ, యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

## నవచిత్రం

### ఈ తరం ప్రేమకథా చిత్రం

యశస్వి, హరీష్‌శంకర్, దీపక్ సరోజ్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పొర్లమి, భద్ర, రెజెండ్‌లో పనిచేసిన పాపులర్ లైల్ ఆర్ట్స్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ సూడియోస్, విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంలో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైటిల్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎన్ ఎక్ సెంటిమెంట్ లైఫ్ స్టోర్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, వైజాగ్‌లోని రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్‌ని పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

ఉపేంద్ర, శ్రియా

## సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నిఖిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది.

## అందర్నీ కనెక్ట్ చేసే నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్

కశ్మీర పరదేశి

అల్లు అరవింద్ సమర్పణలో కిరణ్ అబ్బవరం, కాశ్మీర పరదేశీ జంటగా నటించిన చిత్రం 'వినరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్శకత్వంలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు
ఈ చిత్రాన్ని నిర్మించారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. మహా శివరాత్రి కానుకగా తనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతున్న సందర్భంగా కథానాయిక కశ్మీర పరదేశి మీడియాతో ముచ్చటించారు.
'మహారాష్ట్ర రాజపుత్ వంశానికి చెందిన నేను ఫ్యాషన్ స్టూడెంటిని. నటనపై ఉన్న ఇష్టంతో థియేటర్ ఆర్ట్స్ చేశాను. ఆ తర్వాత నాకు 2018లో నాగశౌర్య హీరోగా నటించిన 'కర్తనాకాల' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత డాన్స్ పరంగా, యాక్టింగ్ పరంగా ఇలా అన్ని రకాలుగా నాలో చాలా ఇంప్రూమెంట్ వచ్చింది. 'కర్తనాకా' సినిమా తర్వాత తిరుపతి నేపథ్యంలో ఉన్న ఈ సినిమా కథ వినగానే నాకు నచ్చింది. అంతేకాదు నాకు తిరుపతితో ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉంది. ఈ సినిమా చేయడం వలన అవకాశాలపరంగా నాకు పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం ఒక ఎత్తుఅయితే, గీతాఆర్ట్స్‌లో సినిమా చేసే అవకాశం రావడం మరో ఎత్తు. ఈ బ్యానర్‌లో చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంది. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఈ సినిమాలో నేను దర్శన పాత్రలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటించాను. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌లో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులందరినీ కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా కోసం షూటింగ్ మధ్యలో, షూటింగ్ తర్వాత కూడా సినిమా ప్రమోషన్‌లో భాగంగా మురళీ శర్మ లాంటి సీనియర్ యాక్టర్‌తో రీల్స్ చేయటం చాలా సంతోషంగా అనిపించింది.
నేను మరాఠి అయినా నాకు తెలుగు సినిమాలు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే తెలుగు సినిమాలు మంచి కంటెంట్‌తో పాటు కమర్షియల్ యాంగిల్‌లో ప్రేక్షకులందరినీ అలరిస్తాయి. ఇలా చేయడం చాలా రిస్క్ అయినా ఛాలెంజింగ్‌గా తీసుకుని చాలా చక్కగా తెరకెక్కిస్తారు. అయితే మరాఠీ సినిమాలు ఇంటకు భిన్నంగా ఉంటాయి. అక్కడ సినిమాలు కమర్షియల్‌గా కాకుండా ఎక్కువ రియలిస్టిక్ టేస్ట్ చేసుకొని సినిమాలు తీస్తారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఒక సినిమా కోసం కథాచర్చలు నడుస్తున్నాయి. అలాగే తమిళంలో ఓ సినిమా, హిందీలో ఓ సినిమా చేస్తున్నాను' అని కశ్మీర అన్నారు.



'కేసీపీడీ' చిత్ర ఫస్ట్‌లుక్

## కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌ప్రైజెస్ పతాకం పై గోదావరి రెస్టారెంట్ దుబాయ్ సమర్పణలో గౌతమ్ మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తికేయ్, వరుజ్ దగ్గుబాటి నయంతర్‌గా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడీ' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసింది.
ఈ ఫస్ట్‌లుక్‌లో మార్నింగ్ వాక్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచన ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.
తనీష్ అల్లాడి, శ్రీరామ్ రెడ్డి, దాసరి పడిఎన్ (బంటి), సుభక్షి రాయగురు, ప్రియాంక పాసల, దివ్య దిల్‌కర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

# ఐసీడీఎస్‌ను అభివృద్ధి పర్చాలి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఐసీడీఎస్‌ను అభివృద్ధిపర్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి చట్టబద్దమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు ఆయన బుధవారం లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు 40 ఏండ్లకుపైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తున్నారని తెలిపారు. తుమకూరు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపునిచ్చిన గుర్తు చేశారు. కర్నాటకలో హెల్త్ కార్డులిచ్చారని పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్, కేరళలో కనీస వేతనాలు, ఉద్యోగ విరమణ సౌకర్యాలు, పెన్షన్, పండుగ బోనస్ సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరించారు. సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌కు పిలిపించుకుని చర్చిస్తానన్న హామీలైనా అమలు చేయకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వారు ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేక వీరిలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం బకాయిలో సహా చెల్లించాలని కోరారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌ఛార్జ్ అలవెన్సు బకాయిలు, పీఆర్ఏ బకాయించు చెల్లించాలని తెలిపారు. మూడేండ్ల రేషన్‌షాపు రవాణా ఛార్జీలను ఇవ్వాలని పేర్కొన్నారు. ఆర్గోస్ లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 పైసల నుంచి రూ.ఐదుకు, గర్భిణీ-బాలింతలకు రూ.2.40 పైసల నుంచి రూ.10కి పెంచాలి, డబుల్ సిలిండర్లు ఇవ్వాలని కోరారు. సుధీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని తెలిపారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని పేర్కొన్నారు. మదర్స్ కమిటీ చైర్మెన్‌గా సర్పంచులకు బదులుగా తల్లులను నియమించాలని తెలిపారు. భాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులకిచ్చిన హామీలను నెరవేర్చాలి : సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ

# పోలీసు జాగిలాలకు అంతర్జాతీయ శిక్షణ

- నేడు ట్రైనింగ్ పూర్తి చేసుకోనున్న 38 జాగిలాలు,68 మంది హ్యాండ్లర్స్

**నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి**

నేరస్తుల గుండెల్లో రైళ్లను పరిగెత్తించే సుశిక్షితమైన పోలీసు జాగిలాలకు ఇంటిలిజెన్స్ ఇంటిగెటెడ్ ట్రైనింగ్ అకాడమీ (ఐఐటీఏ)లో అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చారు. దాదాపు 38 పోలీసు జాగిలాలతో పాటు వాటిని నిర్వహించే 68 మంది హ్యాండ్లర్స్‌కు ఈ శిక్షణను ఇచ్చినట్టు అకాడమి అధికారులు తెలిపారు. ఎనిమిది నెలల పాటు కఠినమైన శిక్షణను ఇచ్చారనీ, దీంతో దేశంలో ఏ ప్రాంతంలోనైనా సంఘవిద్రోహ శక్తులు, నేరస్తులు, ఉగ్రవాదులు వస్తే కుట్రలను పసిగట్టడంలో ఈ జాగిలాలు ఎంతగానో సుశిక్షితమైనట్టుగా వారు చెప్పారు. ఇందులో లేబ్రా, డాబర్‌మెన్, గోల్డెన్ రిట్రీవర్, జర్మన్ షెపర్డ్ వంటి మేలు జాతి శునకాలు ఉన్నాయని తెలిపారు. వీటికి నేరస్తులంలో నేరస్తులకు సంబంధించిన వాసనను పసిగట్టి వెంటాడటం మొదలుకుని ఉగ్రవాదులు దాచే బాంబులను పసిగట్టే శిక్షణను సంపూర్ణంగా ఇచ్చారని చెప్పారు. ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటల పాటు వీటికి దేహదారుఢ్యం మొదలుకుని ఇతర శిక్షణలను ఇచ్చారని ఇందులో అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన శిక్షకులు ట్రైనింగ్ ఇచ్చారని ఆయన అన్నారు. రాష్ట్రానికి చెందిన శునకాలే గాక హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన పోలీసు జాగిలాలు కూడా శిక్షణ పొందిన వాటిలో ఉన్నాయని వారు వివరించారు. గురువారం మొయినాబాద్‌లోని ఐఐటీఏ అకాడమీలో జరిగే పోలీసు జాగిలాల పాసింగ్ అవుట్ పరేడ్‌కు రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వారు చెప్పారు. పోలీసు జాగిలాలకు శిక్షణను జయప్రదంగా ముగించిన ఐఐటీఏ శిక్షకులకు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అభినందనలు తెలిపారు. ఈ జాగిలాలను అవసరమైన పోలీసు విభాగాలకు అందచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

- కేరళను అవమానించారని డీవైఎఫ్ఐ నిరసనలు
- కేంద్ర మంత్రి వ్యాఖ్యలను ఖండించిన సీఎం విజయన్

**తిరువనంతపురం :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలు చిచ్చు రేపాయి. కేరళను అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రిపై డీవైఎఫ్ఐ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటు కేరళ సీఎం పినరయి విజయన్ కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించారు. ఆసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రం కర్ణాటకలోని పుత్తూరులో అమిత్ షా ఇటీవల వర్చువల్‌గా ప్రసంగించారు. రాష్ట్రాన్ని సురక్షితంగా కాపాడుకోవాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు పలకాలన్నారు. "పొరుగునే కేరళ రాష్ట్రం ఉన్నది. నేను ఇంతకు ముందు ఏమీ మాట్లాడదల్చుకోలేదు. మోడీ నాయకత్వంలోని బీజేపీ పాలనలోనే కర్ణాటక సురక్షితంగా ఉంటుంది" అని విమానాశ్రయ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు కేరళలో తీవ్ర దుమారానికి దారి తీశాయి. డీవైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా 300 బ్లాకులలో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. దిష్టిబొమ్మలను దహనం చేసింది. అలాగే, రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన లక్ష్యాలను వివరిస్తూ పోస్టర్ ప్రచారాన్ని చేసింది. కేరళ సాధించిన లక్ష్యాలను అమిత్ షా అవమానించారని, రాష్ట్ర ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యాలను ఖండిస్తూ పాటు ఇతర మంత్రులు, సీపీఐ(ఎం) కేరళ కమిటీ ఖండించారు. దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మాస్టర్ అజిత్‌కు బంగారు పతకం

- డ్రాగన్ అంతర్జాతీయ కుంగ్‌ఫూ పోటీలో చక్కటి ప్రదర్శన

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే, కుంగ్‌ఫూ అంతర్రాష్ట్ర పోటీలలో మాస్టర్స్ విభాగంలో నగరానికి చెందిన మాస్టర్ అజిత్ బంగారు పతకాన్ని గెలుపొందారు. న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో అంతర్రాష్ట్ర స్థాయిలో దాదాపు 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్ మయన్మార్ తదితర దేశాలకు చెందిన వారు ఈ పోటీలలో పాల్గొన్నారు. మరికొందరు క్రీడాకారులు ఆన్‌లైన్‌లో తమ కరాటే, కుంగ్‌ఫూ విద్యలను ప్రదర్శించారు. ట్రైనర్స్, మాస్టర్స్ విభాగంలోని 90 కిలోల విభాగంలో సాహిల్ నింజా కుంగ్‌ఫూ ఇండియా ఆసోసియేషన్‌కు చెందిన సీనియర్ మాస్టర్ డాక్టర్ జి.అజిత్ కుంగ్‌ఫూ లో టైగర్ ఫామ్‌లో తన అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఈయన జరిపిన విన్యాసాల స్థాయిలో ఇతర మాస్టర్ల ప్రదర్శన చేయక పోవడంతో మాస్టర్ అజిత్‌కు బంగారు పతకం వరించింది. కాంబే , మాస్టర్ ఆర్ట్స్ లో దాదాపు ముప్పై ఏండ్లుగా శిక్షణనిస్తూ అనేక మంది విద్యార్థులను తయారు చేసిన అజిత్ తాను స్థాపించి గతంలో పాల్గొన్న జాతీయ, అంతర్రాష్ట్ర పోటీలలో పలు బంగారు పతకాలను గెలుపొందారు. ఈ పోటీలను నిర్వహించిన డ్రాగన్ ఫైటర్స్ ఆసోసియేషన్ సంస్థాపకుడు పీవీ శ్రీరాములు మాట్లాడుతూ.. దేశంలో యువతను మార్షల్ ఆర్ట్స్‌లో ప్రోత్సహించడం ద్వారా వారిలో మానసిక స్థైర్యం, పట్టుదల, దీక్షలను పెంచడానికి వీలవుతుందని తెలిపారు.

# పన్ను వసూళ్లు పెంచండి

- అధికారులకు సీఎస్ ఆదేశాలు

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

రాష్ట్రంలో పన్ను వసూళ్లను పెంచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం బీఆర్కే భవన్‌లో రాష్ట్ర పన్నులు, పన్నుయేతర ఆదాయాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, మైనింగ్ తదితర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మన్నున్న సందర్భంగా ఆయా శాఖల పన్ను వసూళ్ల లక్ష్యాల పై దృష్టి సారించాలని చెప్పారు. వారాంతపు సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆదాయాన్ని ఆర్థించే శాఖలు అదనపు ఆదాయాన్ని పెంచేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది జనవరి చివరి నాటికి పన్నుల వసూళ్లలో రూ. 91,145 కోట్లు, పన్నుయేతర ఆదాయంలో రూ. 6,996 కోట్లు... మొత్తం రూ. 98,141 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కమిషనర్ ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ రాహుల్ బొజ్జా, కమిషనర్, కమర్షియల్ టాక్స్ నీతూ కుమారి ప్రసాద్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రోనాల్డ్ రోస్, డైరెక్టర్ ప్రిహిబిషన్ ఎక్సైజ్ సర్వరాజ్ ఆమ్రపాలి, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2కు 4.83 లక్షల దరఖాస్తులు

- సమర్పణకు నేడే ఆఖరు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో గ్రూప్-2 పోస్టులకు 4,83,640 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తుల సమర్పించే అవకాశముందని తెలిపారు. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఆర్టీసీ చైర్మెన్‌కు కలిసిన జేడీ

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

టీఎస్ ఆర్టీసీలో జబీలన్ విజిలెన్స్ విభాగం జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగ్రామ్‌సింగ్ పాటిల్ బుధవారం బస్‌భవన్‌లో చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌తో కలిసి పలు అంశాలపై చర్చించారు.


## FORTH GENERATION INFORMATION SYSTEMS LIMITED

L72200TG1998PLC029999
Flat no: 301, SAAI PRIYA apart, H.No:5-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad - 82.
31.12.2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేయని ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

| | వివరాలు | మూసిన త్రైమాసికం 31-122022 Unaudited | మూసిన త్రైమాసికం 30-09-2022 Unaudited | మూసిన త్రైమాసికం 31-12-2021 Unaudited | మూసిన కొద్దిపు నెలలు 31-12-2022 Unaudited | మూసిన కొద్దిపు నెలలు 31-12-2021 Unaudited | మూసిన సంవత్సరం 31-03-2022 Audited |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | - | - | - | - | - | - |
| 2 | మినహాయింపుగల ముందు లాభం/(నష్టం) | (0.40) | (1.57) | (1.10) | (9.90) | (3.25) | (7.50) |
| 3 | పన్ను తదుపరి ముందు లాభం/(నష్టం) | (0.40) | (1.57) | (1.10) | (9.90) | (3.25) | (7.50) |
| 4 | పూర్తి సమగ్ర ఆదాయం | (0.40) | (1.57) | (1.10) | (9.90) | (3.25) | (7.50) |
| 5 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున) | 355.00 | 355.00 | 355.00 | 355.00 | 355.00 | 355.00 |
| 6 | రుణేతర వాటా ఒగ్గింపిదారు వాటి (ముఖ విలువ రూ. 10/- చొప్పున) | | | | | | |
| | ఎ) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.లో) | (0.01) | (0.04) | (0.03) | (0.28) | (0.09) | (0.21) |

గమనిక :

పై ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం స్టాక్ ఎక్సేంజ్‌ల వద్ద 14-02-2023 తేదీన స్టాక్ ఎక్సేంజ్‌ల్లో దాఖలు చేయబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రెక్విరిమెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజ్‌తో దాఖలుచేయబడిన ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మాట్ యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.fourthgen.co.in లో అందుబాటులో ఉన్నాయి.

2) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14-02-2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

For Fourth Generation Information Systems limited
సం/-
నారుపోళు రెడ్డి వుప్పలరెడ్డి రవీందర్
మేనేజింగ్ డైరక్టర్
Din(02441810)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

## CONCORD DRUGS LIMITED

CIN: L24230TG1995PLC020093
Survey No.249, Brahmanpally Village, Hayatnagar Mandal, R.R. Dist, Hyderabad, Telangana. 501511
31.12.2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలావధికితీకే ఆడిటెడ్‌యైన ఆర్థిక ఫలితాల యొక్కసారాంశం

(రూ.లక్షల్లో)

| క్ర.సం | వివరాలు | మూసినవి త్రైమాసికం 31-12-2022 Unaudited | మూసినవి త్రైమాసికం 30-09-2022 Unaudited | మూసినవి త్రైమాసికం 31-12-2021 Unaudited | మూసిన కొద్దిపు నెలలు 31-12-2022 Unaudited | మూసిన కొద్దిపు నెలలు 31-12-2021 Unaudited | మూసిన సంవత్సరం 31-03-2022 Audited |
|---|---|---|---|---|---|---|---|
| 1 | పూర్తి ఆదాయం | 1352.83 | 1371.65 | 1348.93 | 3978.23 | 4356.91 | 5605.73 |
| 2 | నికర లాభం (పన్ను, మినహాయింపుగుల మరియు/లేదా అసాధారణ అంశంకు ముందు) | 61.60 | 23.89 | 57.82 | 110.82 | 217.27 | 224.81 |
| 3 | పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగుల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత) | 61.60 | 23.89 | 57.82 | 110.82 | 217.27 | 224.81 |
| 4 | పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగుల మరియు/లేదా అసాధారణ అంశాల అంశం తరువాత) | 45.43 | 18.15 | 42.14 | 82.27 | 156.70 | 159.44 |
| 5 | పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రిసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 45.43 | 18.15 | 42.14 | 82.27 | 156.70 | 159.44 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున) | 874.38 | 874.38 | 874.38 | 874.38 | 874.38 | 874.38 |
| 7 | రుణేతర గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి) | 1961.68 | | | | | |
| 8 | వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కార్యకలాపాలు కొనసాగే మరియు నిలిపివేసిన కార్యకలాపాలకు) | | | | | | |
| | ఎ) బేసిక్ | 0.52 | 0.21 | 0.48 | 0.94 | 1.79 | 1.82 |
| | బి) డైల్యూటెడ్ | 0.52 | 0.21 | 0.48 | 0.94 | 1.79 | 1.82 |

సంబంధాలు:

1. పై ఆర్థిక ఫలితాలు కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.02.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఎవరికింపబడినవి మరియు ఆమోదించబడినవి.
2. పై ఆర్థిక ఫలితాలు ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రెక్విరిమెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజ్‌లతో దాఖలుచేసిన ఆడిటెడ్‌యైన ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మాట్ యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.concordgroup.in లో లభ్యమవుతాయి.

For Concord Drugs Limited
సం/-
(ఎస్ కోటి రెడ్డి)
మేనేజింగ్ డైరక్టర్
(DIN - 02829319)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

## చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: నం.2, 'వెట్ పొయిస్', మొదటి అంతస్తు, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్డు, చెన్నై-600 001.
బ్రాంచ్ చిరునామా: 102, మొదటి అంతస్తు, మందుల బిల్డింగ్, 7-1-59/2, 59/6, హైదరాబాద్- 500 016.
సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ దేవినేని సురేష్ కుమార్, మొబైల్:88666 99104.

### ఇ-వేలం ద్వారా స్థిరాస్తికి సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడం.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకీ మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తనఖాపెట్టిన/హామీ ఇచ్చిన ఆస్తి యొక్క వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి, వీటిని చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సీఐఎఫ్‌సీఎల్) యొక్క అధికృత అధికారి ఛార్జ్‌లో ఉన్నట్లుగా, ఈ స్థిరాస్తులన్నీ మరియు దీన్ని లీన్‌మంతయిన ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు అప్పుకి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. ఇందుమూలంగా సాధారణ ప్రజలకీ తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

| ఖాతాల పేరు, మరియు యజమానుల పేరు, పని-యజమానుల పేరు, బకాయిపడినవారి యొక్క పేరు | సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | ఆస్తి యొక్క వివరణ | రిజర్వ్ ధర (ధరావళి (ఆఫరీ) | ఇ-వేలం తేదీ మరియు సమయం ఇంటి నమోదుతో ధరని తేదీ ఆస్తి తనిఖీ తేదీ |
|---|---|---|---|---|
| X0HEHYD00001744779<br>1. ఐశ్వర్య బత్తెన. 2. బి.రవళి<br>3. సంతోష్ స్టార్ సింటర్ & బి.సంతోష్ కుమార్ : అందరి చిరునామా: 2-2-1103/9/95, లిబర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 004. | 13-10-2022 & రూ. 39,98,491/- వడ్డీ: 12-10-2022 | మెదక్‌జిల్లా- ఎ ఆస్తికి సంబంధించి జెవిసీఎంసి బండి నెం.2-2-1103/9/95, దీన్నిలం 50ఓ.గ. మొదటి మరియు రెండు అంతస్తుల, రోస్తాక్ష,హైదరాబాద్ మరియు దీని యొక్క పాదులుదుర్గం: బండి నెం. 2-2-1107/2/2D,దక్షిణం:15'వెడల్పు రోడ్డు, తూర్పు:బండి నెం. 2-2-1103/9/93,పడమర:బండి నెం. 2-2-1103/9/96, మెదక్‌జిల్లా- బి ఆస్తికి సంబంధించి జెవిసీఎంసి బండి నెం.2-2-1103/9/95, దీన్నిలం 166వ.గ. గ్రౌండ్, గోల్కొండ,హైదరాబాద్ మరియు దీని యొక్క పాదులు:ఉత్తరం: పాదుగుదా లేనిది, దక్షిణం: రోడ్డు, తూర్పు:బండి నెం. 2-2-1103/9/40, పడమర:ఇంటి నెం.2-2-1103/4/6/2/23/1. | రూ.1,15,00,000/-<br>Rs.10,50,000/-<br>Rs.1,00,000/- | 24-03-2023, ఉదయం గం.11-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు (ఆటోమేటిక్ 5నిల నిమిషాల పరిమితో పొడిగింపు)<br>23-03-2023 (రెండు గం.5-30 వరకు)<br>06-03-2023 మరియు 06-03-2023 (ఆదివారం గం.10-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు) |
| X0HEHYD00001410082<br>X0HEHYD00003080321<br>1.బాదం మహేందర్. 2. బాదం రోహిత్, బండి నెం. 14-81-33/3/మాధవపురి, పాత బోయిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500001. 3.ఎం భవాని. 4.ఎం. వెంకటేశ్వర్లు. 5.ఎం. వెంకటేశ్వర్లు. 6.ఎం. వెంకటేశ్వర్లు. 7,8& 9. పిసిం. 18&19,జంటి వెం. 25-35-6-1,వల్లభరావుపాలెం పగర్,ఆకివీడు మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534235. | 11-05-2022 & రూ. 12,87,285.48/- మరియు మొత్తం రూ. 1939558.83 మొత్తం కేవీ:31,96,954.27 కేవీ:10-05-2022 | ఆస్తికి సంబంధించి ఇంటి నెం. 14-81-33/3, ప్లాట్ నెం.173వ నిర్మాణం, సర్వే నెం.972, విస్తీర్ణం 150చ.గ. మరియు నిర్మిత విస్తీర్ణం 744చ.అ. ఆపీస్‌ఫర్ గ్రామం, పటాసివేరు మండలం, మెయిన్ తీర్థ మరియు దీని యొక్క పాదులు: ఉత్తరం: ప్లాట్ నెం.172, దక్షిణం: ప్లాట్ నెం. 168, తూర్పు: 26'వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.174. | Rs.70,00,000/-<br>Rs.7,00,000/-<br>Rs.1,00,000/- | 24-03-2023, ఉదయం గం.11-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు (ఆటోమేటిక్ 5నిల నిమిషాల పరిమితో పొడిగింపు)<br>23-03-2023 (రెండు గం.5-30 వరకు)<br>06-03-2023 మరియు 06-03-2023 (ఆదివారం గం.10-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు) |

1. టెర్మ్స్&ని వేలంపాటలు/ట్రాన్సాక్షన్స్ రూల్స్‌కు లోబడి http://bankauctions.in/&http://www.cholamandalam.com/auction notices వెబ్‌సైట్‌లను సంప్రదించండి. ఇంకేమైనా సందేహాలుంటే వివరాలు, చలానా, రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మరియు బిడ్డర్ ఫీజు గురించి సంప్రదించండి: శ్రీ యమునమూర్తి మొబైల్: 9884120000కి, ఇ-మెయిల్: subbarao@bankauctions.in, Email:bharathi@bankauctions.in లో సంప్రదించండి.
2. ఇంకేమైనా పాల్గొనే ప్రయత్నికి సంబంధించి వివరాలు మరియు సహాయం కోసం దయచేసి సంపర్కించండి. http://bankauctions.in/&http://www.cholamandalam.com/auction-notices

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేసిన 30 రోజుల ప్రకటన

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 16-02-2023
సం/- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

## GSS Infotech Limited

CIN: L72200TG2003PLC041860
Grd Floor, Wing-B, N heights, Plot No. 12, TSIIC Software Units Layout, Madhapur, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500 081, India. Phone:+040 44556600
Website: www.gssinfotech.com, E-mail : company.secretary@gssinfotech.com

31,డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలావధికితీకే సంబంధించి కన్సాలిడేటెడ్ ఆడిటెడ్‌యైన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో షేర్ డేటా మినహా)

| వివరాలు | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|
| | మూసినవి త్రైమాసికం | | | మూసిన కొద్దిపు నెలలు | | మూసిన సంవత్సరం |
| | 31.12.2022 Unaudited | 30.09.2022 Unaudited | 31.12.2021 Unaudited | 31.12.2022 Unaudited | 31.12.2021 Unaudited | 31.03.2022 Audited |
| ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర) | 2,572.02 | 3,141.46 | 2,754.20 | 8,989.59 | 8,814.64 | 11,679.36 |
| మినహాయింపుగుల ఐటెంలు మరియు పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) | 474.57 | 639.51 | 339.36 | 1,495.10 | 678.97 | 329.81 |
| మినహాయింపుగుల ఐటెంలు | (4.78) | (2.46) | | (151.25) | | (2,779.47) |
| మినహాయింపుగుల ఐటెంలు మరియు పన్ను తరువాత నికర లాభం/(నష్టం) | 438.04 | 600.93 | 329.89 | 1,545.13 | 604.42 | 3,034.90 |
| కాలావ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలావ్యవధి కొరకు కంప్రిసింగ్ లాభం/(నష్టం) మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం) | 712.83 | 1,125.64 | 336.32 | 2,872.80 | 723.97 | 3,439.17 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | | | | | | 1,693.69 |
| గత సంవత్సరపుల యొక్క ఆడిటెడ్‌చేసిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) | | | | | | 16,081.15 |
| వాటా ఒక్కింటికి రాబడి(నష్టం) (మినహాయింపుగుల ఐటెంలకు ముందు) (ముఖ విలువ వాటా ఒక్కొండికి రూ.10/-) -బేసిక్ -డైల్యూటెడ్ | 2.59

# కోమటిరెడ్డిపై ఏఐసీసీ గుర్రు

## కీలక సమయంలో అనుచిత వ్యాఖ్యలా?

- రాజకీయ వివరణ... సంతృప్తి చెందని వైనం
- క్యాడర్ మనోధైర్యాన్ని దెబ్బతీశారంటూ ఆగ్రహం
- కోమటిరెడ్డి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారు : మాణిక్‌రావు ఠాక్రే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్టీలు, సంబంధించి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ సీరియస్ అయ్యింది. ఇలాంటి వ్యాఖ్యలు క్యాడర్ మనోధైర్యాన్ని దెబ్బతీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సమీపిస్తున్న కీలక తరుణంలో పార్టీపై ఆ సందర్భ వ్యాఖ్యలు చేయడం ద్వారా పార్టీని ఇరుకునపెట్టడమేనంటూ అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేకు వివరణ ఇవ్వాలంటూ ఏఐసీసీ ఆదేశించిన నేపథ్యంలో ఆయన భేటీ అయ్యారు. పొద్దులు తాను ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదంటూ కోమటిరెడ్డి తెలిపారు. తమేరకు బుధవారం హైదరాబాద్‌లో బుధవారం ఉదయం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఠాక్రేను కలిశారు. ఇదిలా ఉండగా ఆయన చెప్పిన సమాధానానికి ఆయన సంతృప్తి చెందలేదని తెలిసింది. మరోవైపు కోమటిరెడ్డిపై అభియాన్ యాత్రను ప్రతి నియోజకవర్గంలో నిర్వహించాలని చెప్పారు.

కాగా ఈ సమావేశానికి 34 మంది ఉపాధ్యక్షులు హాజరు కావాల్సి ఉండగా...కేవలం తొమ్మిది మంది మాత్రమే హాజరయ్యారు. పీసీసీ ఉపాధ్యక్షుల గైర్హాజరుపై ఠాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు గైర్హాజరయ్యారనే దానిపై వివరణ అడగాలంటూ ఏఐసీసీ కార్యక్రమాల అదనపు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డికి సూచించారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటించి హత్ సే హత్ జోడో యాత్రలో పాల్గొంటానని చెప్పారు. పనితీరు బాగాలేకుంటే పార్లమెంట్ ఇంచార్జిలుగా ఉన్న వారిని మార్చాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు : ఠాక్రే**

పార్టీపై వెంకటరెడ్డి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. ఆయన రాహుల్‌గాంధీ ఆదేశాలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా ఐక్యంగా ఉన్నారని, త్వరలోనే పాదయాత్ర చేస్తారని వెల్లడించారు.

**హాత్ సే హాత్ కార్యక్రమంపై ఠాక్రే సమీక్ష**

హత్ సే హత్ యాత్రను విజయవంతం చేసేందుకు టీపీసీసీ ఉపాధ్యక్షులతో మాణిక్‌రావు ఠాక్రే సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. హాత్ సే హాత్ అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డికి సూచించారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటించి హత్ సే హత్ జోడో యాత్రలో పాల్గొంటానని చెప్పారు. పనితీరు బాగాలేకుంటే పార్లమెంట్ ఇంచార్జిలుగా ఉన్న వారిని మార్చాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎవరో చెప్పాలి : నిరంజన్**

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా ఇంకా రిటర్నింగ్ అధికారిని ఎన్నికల సంఘం ప్రకటించలేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ విమర్శించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థి నేరాల నమోదు వివరాలు తెలిపేలా నిబంధన ఉందా? అని ప్రశ్నించారు. ఈ విషయాలపై అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# బీబీసీపై కేంద్రం ప్రతీకారం తగదు

## ఐటీ దాడులకు జర్నలిస్టు సంఘాల ఖండన

నవతెలంగాణ - హైదరాబాద్

గుజరాత్‌లోని గోద్రా అల్లర్లపై బీబీసీ ప్రసారం చేసిన సంచలనాత్మక డాక్యుమెంటరీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటాన్ని పలు జర్నలిస్టు సంఘాలు ఖండించాయి. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బీ.జనవర్ధన్యయ్య , ఎంఏఖదీర్ జాతీయ కార్యదర్శి పి.ఆనందం, ఎస్ఏజే సీనియర్ నేషనల్ సెక్రెటరీ జనరల్ ఎస్.కొండయ్య, టీబీజేఏ రాష్ట్ర అధ్యక్షులు పి. రాధిక, ప్రధానకార్యదర్శి వి.జీవితబాను, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు బి. అరుణ్‌కుమార్, బి. జగదీశ్ బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మీడియా స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం ప్రశ్నార్థకం చేస్తున్నదున్నారు. ఐటీ దాడుల పేరుతో ప్రతికార దాడులు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. గత మూడు రోజుల్లో న్యూఢిల్లీ, ముంబయి బీబీసీ కార్యాలయాల్లో నిరంతరాయంగా ఐటీ దాడులు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. ప్రజల తరఫున మీడియా పనిచేయకూడదా ? అని ప్రశ్నించారు.

మీడియా అంటేనే ప్రజలు, ప్రభుత్వాల మధ్య వారధిగా ఉండేదని గుర్తు చేశారు. పాత్రికేయుల ఫోన్లను ట్యాప్‌చేయడం, ల్యాప్‌ట్యాప్‌లను బలవంతంగా జప్తు చేసుకోవడం సాధ్యమేనని చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఐటీ దాడులు చేస్తూ, సర్వే అని బుకాయించడాన్ని ఖండించారు. ప్రధాని మోదీ గుజరాత్ అల్లర్లపై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని కోరారు. దాడుల ద్వారా మీడియా సంస్థలను భయపెట్టాలని చూడటం, స్వేచ్ఛను సంకెళ్ల వేసే ప్రయత్నం చేయడం చెల్లదని చెప్పారు. ప్రభుత్వ ఏజెన్సీలను కీలుబొమ్మలుగా మార్చేసి మోదీ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. బీబీసీ డాక్యుమెంటరీపై అభ్యంతరాలు ఉంటే, సెన్సార్ [సెన్సార్‌షిప్] ద్వారా చిలాగ చేసుకోవచ్చని సూచించారు. బెంబేల్ బీబీసీపై ఐటీ దాడులను ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ శ్లోక పాఠశాల 6వ వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శ్రీ శ్లోక పాఠశాల ఆరవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంరాత్రికి గండి మైసమ్మలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, వివిధ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. స్థానిక ప్రముఖులు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్ యాదవ్,కౌన్సిలర్ సాయి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లామా దుర్ఘటనలో జరిగి నాలుగేండ్లు అయినందున, ప్రాణాలు కోల్పోయిన జవానుల స్మారకార్థంగొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల డైరెక్టర్ కుకుదాల ఆనంనేయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఆరేండ్లుగా గండిమైసమ్మ పరిసర ప్రాంత విద్యార్థులకు విద్యాదీపం చేస్తూ, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలో రాణించాలని అభిలషించారు.

# ప్రభుత్వ బడుల్లో పెరిగిన విద్యార్థులు

## మన ఊరు మనబడితో మరింత మంది చేరే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. ఇటీవల ప్రకటించిన సామాజిక, ఆర్థిక సర్వే-2023 గణాంకాల ప్రకారం ఏడాది కాలంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో అదనంగా నమోదయ్యారు. ఈ మేరకు సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2020-21లో ఉన్న 41,220 నుంచి 2021-22లో 41,369కు పెరిగాయి. 2020-21లో 60.40 లక్షల మంది విద్యార్థులుండే, 2021-22లో 62.30 లక్షలకు పెరిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇంగ్లీష్ మీడియంలో బోధన, సాఫ్ట్‌స్కిల్స్ ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదవుతున్న విద్యార్థుల శాతం 2019-20లో 42.91 శాతం, 2020-21లో 43.47 శాతం,2021-22లో 49.77 శాతంగా ఉన్నదని పేర్కొన్నారు. అంటే నమోదు శాతం ఏటా పెరుగుతున్నదని తెలిపారు. ఇదే కాలంలో ప్రయివేటు పాఠశాలల్లో 2019-20లో 57.09 శాతం, 2020-21లో 56.53 శాతం, 2021-22లో 50.23 శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు. అంటే ప్రయివేటు పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా తగ్గిందని వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి ప్రాథమికోన్నత స్థాయికి వెళ్తున్న విద్యార్థుల శాతం దేశవ్యాప్తంగా సగటున 3.83 శాతం ఉంటే, రాష్ట్రంలో 7.48 శాతం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, మన ఊరు-మనబడి కార్యక్రమం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెరగనుందని పేర్కొన్నారు. మూడేండ్ల వ్యవధిలో రూ.7,289.54 కోట్లతో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 26,065 పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. మొదటి దశలో రూ.3,497.62 కోట్లతో 14,71,684 మంది విద్యార్థులు చదువుతున్న 9,123 పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఏ విషయంలోనూ వెనుకబడి ఉండొద్దనే సీఎం కేసీఆర్ భావించి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇది విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయనదరులో అతిశయోక్తి లేదని పేర్కొన్నారు.

# చెనేత స్కాంపై ఈడీకి దాసు సురేష్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేనేత కుంభకోణంపై ఎస్‌పోర్ట్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బీసీ రాజ్యాధికార సమితి నేత దాసు సురేష్ ఫిర్యాదు చేశారు. దాన్ని ఈడీ స్వీకరించింది. విచారణను వేగవంతం చేసి నిందితులను చట్టబద్ధంగా శిక్షించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేహ దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్‌ఓఎఫ్‌ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో అటవీ శాఖ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు రెండు రోజుల పాటు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్.ఎం. డోబ్రియాల్ మాట్లాడుతూ అటవీ అధికారులు, సిబ్బంది అడవుల రక్షణలో నిత్యం విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. చార్మినార్, భద్రాద్రి, రాజన్న, యాదాద్రి, జోగులాంబ, బాసర, కాళేశ్వరం అటవీ సర్కిళ్లకు చెందిన అటవీ సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. రన్నింగ్, కబడ్డీ, లాంగ్ జంప్, వెయిట్ లిఫ్టింగ్, డిస్కస్‌త్రో, క్యారమ్స్, చెస్, రైఫిల్ షూటింగ్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు రెండు రోజుల పాటు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, ఫారెస్ట్ అకాడమీ ఇంచార్జి డైరెక్టర్ ఏలూసింగ్ మేరు, ఫారెస్ట్ కార్పొరేషన్ ఎండీ చంద్రశేఖరరెడ్డి, ఉన్నతాధికారులు సునీత భగవత్, మినోర్ కుమార్, రామలింగం, సైదులు, అన్ని సర్కిళ్లకు చెందిన అధికారులు, జిల్లాల అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


**Response Informatics Limited**
Plot No.42, Nagarjuna Hills, Punjagutta, Telangana-500082. CIN No. L72200TG1996PLC025871

31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక & తొమ్మిది నెలల కాలానికి ఆడిటెడ్‌యిన స్టాండ్‌లోన్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం | | మొత్తం 9 నెలలు |
|---|---|---|---|---|
| | | 31.12.2022 Un Audited | 31.12.2021 Un Audited | 31.12.2022 Un Audited |
| 1. | కార్యకలాపాల నుంచి మొత్తం ఆదాయం | 250.57 | 216.12 | 718.48 |
| 2. | పన్ను తదుపరి సాధారణ కార్యకలాపాల నుంచి నికర లాభం/(నష్టం) | 53.49 | 27.87 | 81.99 |
| 3. | పన్ను తదుపరి కాలవ్యవధిని కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ అంశం తదుపరి) | 53.49 | 27.87 | 81.99 |
| 4. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (రూ 10/-చొప్పున) | 747.84 | 597.64 | 747.84 |
| 5. | రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) | 0 | 0 | 0 |
| 6. | వాటా ఒక్కింటికి రాబడి (కార్యకలాప అంశాల కొరకు) (వార్షికం కాదు) | | | |
| | a) బేసిక్ | 0.72 | 0.47 | 1.13 |
| | b) డైల్యూటెడ్ | 0.73 | 0.47 | 1.11 |
| 7. | వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ అంశం తదుపరి) (వార్షికం కాదు) | | | |
| | a) బేసిక్ | 0.72 | 0.47 | 1.13 |
| | b) డైల్యూటెడ్ | 0.73 | 0.47 | 1.11 |

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలో దాఖలుచేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక & తొమ్మిది నెలల కాలానికి ఆడిటెడ్ ఫలితాల సారాంశం యొక్క పూర్తి ఫార్మాట్ వివరాలు BSE వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.responseinfomatics.com లలో అందుబాటులో ఉన్నాయి.

(ప్రతిలు: హైదరాబాద్ తేదీ: 14-02-2023)

For RESPONSE INFORMATICS LIMITED
సం/-
పుష్పావతీదేవి కేశా రావెళ్ల
మేనేజింగ్ డైరెక్టర్



**IL&FS Engineering Services**

**IL&FS Engineering and Construction Company Limited**
CIN: L45201TG1988PLC008624
Regd. Office: D.No.8-2-120/113, B-Block,1st Floor, Sanali Info Park, Road No. 2, Banjara Hills, Hyderabad - 500033
Ph: 040-40409333; Fax: 040-40409444; Email: cs@ilfsengg.com; Web: www.ilfsengg.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలవధికి ఆడిటెడ్‌యిన స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(షేర్ డేటా మినహాయి మిగతావి రూ.లక్షల్లో)

| వివరాలు | స్టాండ్‌అలోన్ (31-12-2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిటెడ్‌యిదమరచబడినది) | | | | | కన్సాలిడేటెడ్ (31-12-2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిటెడ్‌యిదమరచబడినది) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 31.12.2022 | 31.12.2021 | 31.12.2022 | 31.12.2021 | 31.03.2022 (Audited) | 31.12.2022 | 31.12.2021 | 31.12.2022 | 31.12.2021 | 31.03.2022 (Audited) |
| అంతేమొత్తం నుండి మూల్య ఆదాయం | 2236 | 5196 | 10602 | 24959 | 37868 | 2236 | 5196 | 10802 | 24959 | 37868 |
| కాలవ్యవధి కొరకు పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశంకు ముందు) | (1915) | (7972) | (3928) | (9927) | (20692) | (1915) | (7972) | (3928) | (9927) | (20692) |
| మన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత) | (2451) | (1616) | (4464) | (3571) | (38635) | (2451) | (1616) | (4464) | (3571) | (38635) |
| మన్ను తదుపరి కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత) | (2451) | (1616) | (4464) | (3571) | (38635) | (2451) | (1616) | (4464) | (3571) | (38613) |
| కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (మన్ను తదుపరి) కంప్రిహెన్సివ్ లాభం మరియు మన్ను తరువాత సమగ్ర ఆదాయం | (2451) | (1616) | (4448) | (3571) | (38652) | (2451) | (1616) | (4448) | (3571) | (38630) |
| సెక్షియన్ ఈక్విటీ వాటా మూలధనం | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 | 13,112 |
| వాటా ఒక్కింటికి రాబడి (మొత్తం కార్యకలాపాలకు సంబంధించి) (రూ. 10/-ల ముఖవిలువ) (వార్షికం కాదుగుదలచబడినది) బేసిక్ & డైల్యూటెడ్ | (1.87) | (1.23) | (3.40) | (2.72) | (29.47) | (1.87) | (1.23) | (3.40) | (2.72) | (29.45) |

గమనిక:
పై పేర్కొన్న 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలవధికి కోసం అర్థిక ఫలితాలు సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలో దాఖలుచేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలవధికి యొక్క అర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ilfsengg.com లో అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆర్డరుల మేరకు
For IL&F Engineering and Construction Company Ltd
సం/-
ఎఐజీ చాదిందా భాటియా
డైరెక్టర్
DIN # 01825694

ప్రదేశం: గుర్గాన్
తేదీ: 14-02-2023



**KERNEX MICROSYSTEMS (INDIA) LTD.**
(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd. and Corporate Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510. Tel: +91-8434667600, Email: acs@kernex.in

Extract of Un-Audited (Standalone & Consolidated) Financial Results For the Quarter and Nine Months Ended 31st December, 2022. (Rs. In Lakhs)

| Sl. No. | PARTICULARS | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | Nine Months Ended | Quarter Ended | Quarter Ended | Nine Months Ended | Quarter Ended |
| | | 31-12-2022 | 31-12-2022 | 31-12-2021 | 31-12-2022 | 31-12-2022 | 31-12-2021 |
| | | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited |
| 1. | Total Income from operations | 25.70 | 157.06 | 33.84 | 210.72 | 352.20 | 106.63 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items) | (511.51) | (1,213.51) | (207.14) | (348.72) | (1,133.98) | (193.63) |
| 3. | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items) | (511.51) | (1,213.51) | (207.14) | (348.72) | (1,133.98) | (193.63) |
| 4. | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and / or Extraordinary items) | (529.62) | (1,381.80) | (218.23) | (366.84) | (1,164.13) | (204.72) |
| 5. | Total Comprehensive income for the period [ Comprising Profit / (Loss) for the period (after tax) and other comprehensive income (after tax) ] | (529.62) | (1,381.80) | (218.23) | (341.60) | (1,101.04) | (181.11) |
| 6. | Equity share capital (Face value of Rs.10/- each) | 1,379.97 | 1,379.97 | 1,249.97 | 1,379.97 | 1,379.97 | 1,249.97 |
| 7. | Reserve (excluding Revaluation Reserve) as show in the Audited Balance Sheet of the previous year | - | - | - | - | - | - |
| 8. | Earnings per share (before extraordinary items) (of Rs.10/- each) | | | | | | |
| | (a). Basic | (3.84) | (10.01) | (1.75) | (2.66) | (8.44) | (1.64) |
| | (b). Diluted | (3.84) | (10.01) | (1.75) | (2.66) | (8.44) | (1.64) |

Notes:
1. The above results were reviewed and recommended by the Audit Committee on 12th February 2023 and approved by the Board of Directors of the Company at their meeting held on 14th February, 2023.
2. The above is an extract of detailed format of Quarterly/ Nine Months ended Standalone and Consolidated Financial Results filed with the Stock Exchanges under regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the Stock Exchange website.i.e, BSE Limited at www.bseindia.com and NSE Limited at www.nseindia.com and on Company' website: www.kernex.in

By order of the Board of Directors
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
Sd/-
M.B. NARAYANA RAJU
Whole-Time Director
DIN - 07993925

Place : Hyderabad
Date : 14-02-2023



**SRI KPR INDUSTRIES LIMITED**
CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers ( Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121. E-mail: bwpl9@yahoo.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిటెడ్‌యిదేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

| | స్టాండ్‌అలోన్ | | | | | | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికాలకి | | | ముగిసిన అర్థ సంవత్సరానికి | | ముగిసిన సంవత్సరానికి | ముగిసిన త్రైమాసికాలకి | | ముగిసిన అర్థ సంవత్సరానికి | | | ముగిసిన సంవత్సరానికి |
| వివరాలు | 31.12.2022 (Unaudited) | 30.09.2022 (Unaudited) | 31.12.2021 (Unaudited) | 31.12.2022 (Unaudited) | 31.12.2021 (Unaudited) | 31.3.2022 (Audited) | 31.12.2022 (Unaudited) | 30.09.2022 (Unaudited) | 31.12.2021 (Unaudited) | 31.12.2022 (Unaudited) | 31.12.2021 (Unaudited) | 31.3.2022 (Audited) |
| 1 అనుబేమ్స్ నుండి మూల్య ఆదాయం | 54.25 | 161.08 | 42.90 | 319.81 | 463.08 | 500.70 | 159.02 | 854.18 | 165.72 | 1257.81 | 1013.28 | 1179.75 |
| 2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మన్ను మినహాయింపు మరియు/ లేదా అసాధారణ అంశంకు ముందు) | -1.55 | 52.01 | -21.95 | 57.44 | 157.41 | 142.16 | -90.86 | 558.45 | -67.15 | 403.44 | 234.71 | 51.65 |
| 3 మన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ అంశం తరువాత) | -1.55 | 52.01 | -21.95 | 57.44 | 157.41 | 142.16 | -90.86 | 558.45 | -67.15 | 403.44 | 234.71 | 51.65 |
| 4 మన్ను తదుపరి కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ అంశం తరువాత) | -15.23 | 41.86 | -27.37 | 35.20 | 143.02 | 124.69 | -84.92 | 470.72 | 22.93 | 322.68 | 278.29 | 35.15 |
| 5 కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రిహెన్సింగ్ లాభం/(నష్టం) (మన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (మన్ను తరువాత) | -15.23 | 41.86 | -27.37 | 35.20 | 143.02 | 124.69 | -84.92 | 470.72 | 22.93 | 322.68 | 278.29 | 35.15 |
| 6 ఈక్విటీ వాటా మూలధనం | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 5627.83 | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 | 2014.57 8629.54 |
| 7 గత సంవత్సరం యొక్క ఆడిటేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు | | | | | | | | | | | | |
| 8 వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- వాటా ఒక్కింటికి) (కొనసాగుతున్న & నిలిపివేయబడ్డ అంశాలకుల కొరకు) | | | | | | | | | | | | |
| 1. బేసిక్ | -0.08 | 0.21 | -0.14 | 0.17 | 0.71 | 0.62 | -0.42 | 2.34 | 0.11 | 1.60 | 1.38 | 0.17 |
| 2. డైల్యూటెడ్ | -0.08 | 0.21 | -0.14 | 0.17 | 0.71 | 0.62 | -0.42 | 2.35 | 0.11 | 1.60 | 1.38 | 0.17 |

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14,ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుచే చేర్చబడినవి.
2. వర్తించవల్సిన కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల ప్రకారం దీని నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండిఏస్ ఏఎస్)తో అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (3) క్రింద అనుబంధమైన ముగిసిన త్రైమాసికానికి చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు స్వీకరించబడినవి.
4. త్రైమాసికాలకి మరియు తొమ్మిది నెలల కాలవధికిగాను ఐఎఫ్‌ఆర్‌ఎస్ 108 క్రింద వర్తించునట్లుగా సెగ్మెంట్ వారీగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
5. సెబీ సర్కులర్ సెం.సీఐఆర్/సీఎఫ్‌డీ/సీఎంఓ/15/2015 తేదీ. 30 నవంబర్, 2015లో పేర్కొన్న ఆడిటేయని త్రైమాసికం ఫలితాల ఫార్మాట్ అనునది ఐఎఫ్ ఏఎస్‌తో అనుసరించి అనువర్తిమైన కంపెనీలకు వర్తించు కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డిఐఅస్ 2)లో సెబీస్ సర్కులర్ తేదీ. 5 ఆగ్ట్, 2016న అవసరమైనట్లుగా మార్పులు చేయబడినవి.
6. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, సంవత్సరం చివరన కన్సాలిడేటెడ్ ఫలితాలు ప్రదురించుటకు మరియు త్రైమాసిక ఆడిటేయని స్టాండ్‌అలోన్ ఫలితాలను ప్రదురించుటకు కంపెనీ ఆమోదించింది.
7. అవసరమ

# పోరాటాల ఫలితంగానే
# కార్మికుల వేతనాలు పెంపు

- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం
- వచ్చేనెల 13న కలెక్టరేట్ల ముట్టడి :
  మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచిందని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ పేర్కొంది. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 13న కలెక్టరేట్లను ముట్టడించాలని పిలుపునిచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.చక్రపాణి అధ్యక్షతన రాష్ట్ర విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రమ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చొరవ తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. గత ఎనిమిదేండ్లుగా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. నిరంతరం పోరాటాల మూలంగానే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2000 పెంచుతూ జీవోనెంబర్ 80 విడుదల చేసిందని తెలిపారు. ఆ జీవోను 2022 మార్చిలో ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వేతనాలను అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్రం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇందూరి సులోచన, దాసరి కళావతి, పిహెచ్ ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, సుల్తాన్, యాక లక్ష్మి, మాయ గీత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం

## సర్వం సన్నద్ధంకండి : రాష్ట్ర అధ్యక్షుడు కాసాని

నవతెలంగాణ - హైదరాబాద్

తన్నలో ప్రారంభమయ్యే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నాయకులను తెలంగాణ తెలుగుదేశం శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు.తీ కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ కిట్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పార్టీ శ్రేణులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులతో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పేద ప్రజానీకానికి తెలుగుదేశం ఆవిర్భావంతోనే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వీసీ, ఎన్టీ, ఎన్టీలకు రాజకీయ, సామాజిక న్యాయంతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో టీడీపీ భాగస్వామ్యం కల్పించిందన్నారు. దేశంలోనే తొలిసారి వినూత్న పథకాలతో పేద,బడుగు వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి ఐటీ రంగంలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

సంక్షేమ, అభివృద్ధి, సామరస్య పాలన కోసం తెలంగాణలో మరలా టిడిపి అధికారంలోకి రావాలని ఆవసరం ఉందని జ్ఞానేశ్వర్ చెప్పారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు చేపట్టిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో టీడీపీ జెండాను ఎగురవేసి ప్రతి ఇంటికి వెళ్లి ఆదివిధులకు బొట్టు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు అమృరి సుబ్బారావు, రాష్ట్ర టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యం సురేష్, పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సుబాష్ యాదవ్, కమ్మకాండి, యాదగౌడ్, దుర్గ ప్రసాద్, గోపాల్ రెడ్డి, ఆశోక్ గౌడ్, సంజయ్, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, విజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ సర్వీసును కూడా కౌంట్ చేయాలి

- 'గిరిజన గురుకులాల'పై హైకోర్టు తీర్పు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో పనిచేసే బోధనా సిబ్బందికి పెండ్ల ఎత్తున మేలు జరిగేలా హైకోర్టు తీర్పు వెలువడింది. సర్వీసులో చేరిన తేదీ నుంచే పెన్షన్ స్కీమును అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. అదే విధంగా కాంట్రాక్టు సర్వీసులో చేరిన తేదీ నుంచే వారికి సర్వీసు క్రమబద్ధీకరణ నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. రుషికేష్ కుమార్ మరో 120 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ వెంుగోపాల్ జటీవల తీర్పును వెలువరించారు.

2000 నుంచి 2003 మధ్యకాలంలో కాంట్రాక్టు విధానంలో భాగంగా సర్వీసులో చేరిన బోధనా సిబ్బందిని ప్రభుత్వం 2008లో క్రమబద్ధీకరించింది. 2004 తర్వాత పెన్షన్ స్కీమ్ లేదని చెప్పి వాళ్లను కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలోకి తీసుకొస్తూ 2018లో సర్యులరును జారీ చేసింది. 2018 డిసెంబర్ 18న ఇచ్చిన ఆ సర్యులరును సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. వారందరికీ రెగ్యులర్ సర్వీస్ బెనిఫిట్స్ కల్పించాలి..నియామక తేదీ నుంచే కంట్రిబ్యూటరీ పెన్షనును అమలు చేయాలి..కాంట్రాక్ట్ సర్వీస్ నియామక తేదీని ఆధారంగా చేసుకుని సర్వీస్‌ను లెక్కించాలి..ఇదే ప్రామాణికం..ఇదే విషయాన్ని పేర్కొంటూ ఉమ్మడి ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. 2004 తర్వాత పెన్షన్ స్కీమ్ లేదని చెప్పి అప్పటికే పనిచేస్తున్న వారికి స్కీమును వర్తింపజేయమని చెప్పడం సరికాదు. 2002 నుంచి చేస్తుంటే 2008లో రెగ్యులరైజ్ అయ్యారని చెప్పటం చెల్లదు. కాంట్రాక్ట్ విధాన నియకము తేదీ నుంచే సర్వీసును లెక్కించాలి. వీరంతా గురుకుల సొసైటీ కిందకు వస్తారని చెప్పడం సరికాదు. వీళ్లందరికీ ప్రభుత్వ సంతే ని నుంచే జీతాల చెల్లింపు ఉంది. కాబట్టి గతంలో ఇదే హైకోర్టు (ధీలక్ష్మి, ఏపీ ప్రభుత్వం మధ్య కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం పిటిషనను ఆమోదిస్తున్నాం... అని హైకోర్టు స్పష్టం చేసింది.

### గజ్వేల్ అభిశ్వాసంపై స్టే..

గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ చిన రాజమౌళిపై 20 మంది ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన అమలుపై హైకోర్టు జస్టిస్ భాస్కరరెడ్డి స్టే విధించారు. రద్దయిన చట్ట నిబంధనల కారణంగా గతంలో పలు మున్సిపాల్టీల చైర్మన్లకు సంబంధించిన అవిశ్వాస తీర్మాన నోటీసులపై స్టే ఇచ్చినట్టుగానే గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ కేసులోనూ స్టే ఇవ్వనున్నట్లు తెలిపారు. విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు.

### ఈడబ్ల్యూఎస్‌ను అమలు చేయాలి

పీహెచ్‌డీ ఇతర ప్రవేశాల్లో ఆర్థికంగా వెనుకబడిన రిజర్వేషన్లను (ఈడబ్ల్యూఎస్) అమలు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ఆదేశించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు లేకపోవడంపై రంగారెడ్డి జిల్లా చింతలకు చెందిన పీహెచ్‌డీ దరఖాస్తుదారుడు ఎన్.ఉమ వేసిన పిటిషన్‌పై ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

# దళిత క్రైస్తవులకు రాజకీయ అవసరాలు..

- లౌకిక స్వరూపాన్ని కాపాడుతున్న సీఎం కేసీఆర్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో దళిత క్రైస్తవులకు సీఎం కేసీఆర్ రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రానున్న రోజుల్లో సమయం.. సందర్భాన్నిబట్టి మరింత మందికి అవకాశాలు కల్పిస్తారని ఆమె తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో లౌకిక స్వరూపాన్ని కాపాడుతున్నారని చెప్పారు. శాంతి సామరస్యాలతోనే రాష్ట్రం అభివృద్ధిని సాధిస్తుందని ఆమె వివరించారు. సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని (తనెల 17) పురస్కరించుకుని బుధవారం సికింద్రాబాద్‌లో టీఎస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవిత మాట్లాడుతూ... దేశంలో గగ్గోలు పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా గత తొమ్మిదేండ్లలో మన రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ శాంతి భద్రత పట్ల చూపుతున్న శ్రద్ధ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. గంగా జమునా తహీబ్ తరహాలో అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడు రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



# అదరగొట్టిన అమ్మాయిలు

- వెస్టిండీస్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు
- ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్

కేప్‌టౌన్: ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా.. బుధవారం జరిగిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తుచేసింది.

తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ఛేదనలో టీమిండియా 18.1 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 119పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో గ్రూప్-బిలో భారత్ 4పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది.

# జీబ్రానిక్స్ కొత్త
# బ్లూటూత్ స్పీకర్

చెన్నై : ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉపకరణాల సంస్థ జీబ్రానిక్స్ భారత్‌లో జెబ్-రాకెట్ 500 కొత్త బ్లూటూత్ స్పీకర్‌ను ఆవిష్కరించింది. ప్రముఖ డీసీ పాత్రలు ది జోకర్, బ్లాక్ ఆడమ్ ల రీతిని రూపొందించారు. దీనిని జీబ్రానిక్స్ డైరెక్టర్ యష్ దోషి ఆవిష్కరించారు. ఐటా, బయట ఉపయోగించే విధంగా కొత్త ఫీచర్‌లతో దీనిని తయారు చేశారు. ఇన్‌బిల్ట్ బ్యాటరీ, 20 వాట్ల అవుట్‌పుట్ పవర్ ఇందులో ఉన్నది. ఈ కొత్త బ్లూటూత్ స్పీకర్ ఈనెల 17 నుంచి అమెజాన్‌లో అందుబాటులో ఉంటుంది. దీని ధర రూ. 3199.

# పునరుద్ధరణ పనులు
# వేగవంతం చేయండి

## ఘటనా స్థలాన్ని సందర్శించిన ద.మ.రైల్వే జీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విశాఖపట్టుం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ (ట్రెయిన్ నెంబర్ 12727) బీబీనగర్, భువనగిర్ రైల్వే స్టేషన్‌ల మధ్య పట్టాలు తప్పిన ప్రాంతంలో ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఉదయం 06.10 గంటలకు గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన ప్రమాదంలో ఎస్ 1 నుంచి ఎస్- 4 వరకు నాలుగు స్లీపర్ క్లాస్ బోగీలు, ఒక జనరల్ బోగీ, ఒక లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ పట్టాలు తప్పాయని వివరించారు. మిగిలిన 16 బోగీలకు ఎలాంటి నష్టం జరగలేదని, అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే పరిస్థితిని సంబంధిత అధికారులకు తెలిపారని వివరించారు. వెంటనే సహాయ చర్యలతో పాటు పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు వైద్య సిబ్బందితో సహా రైల్వే అధికారుల బందం ఘాజీపేట్ రిలీఫ్ ట్రైన్ (ఏఆర్‌టీ), మెడికల్ రిలీఫ్ వ్యాన్ (ఎంఆర్‌వి) సంఘటనా స్థలానికి చేరుకొని తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని చెప్పారు. పట్టాలు తప్పిన కోచ్‌లలోని ప్రయాణికులను దెబ్బతినని బోగీలలోకి తరలించి, ఉదయం 8.40 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌కు రైలు చేరుకుందని తెలిపారు. సహాయ కేంద్రాన్ని ఏర్పాటుచేసి 040-27786666 ఫోన్ నెంబర్ ద్వారా వివరాలను అందించామనీ, సికింద్రాబాద్ స్టేషన్‌లో మెడికల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారని ఆయన ఉంచినట్లు వివరించారు. ఈ సందర్భంగా 9 రైళ్ల రద్దు కాగా మరో 19 రైళ్లను పాక్షికంగా రద్దు చేశామన్నారు. 7 రైళ్ల సమయ వేళల్లో మార్పు, 6 రైళ్ల ఇతర మార్గాల దారి మళ్లించినట్లు చెప్పారు. రద్దు చేసిన రైళ్లలోని ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్, నల్గొండ స్టేషన్లలో ప్రత్యేక రిఫండ్ కౌంటర్లు ఏర్పాటు చేశామని, ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.


## ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రామచంద్రాపురం బ్రాంచ్

# 23-35, ఆశోక్ నగర్, క్యాపిటల్ నగర్, రామచంద్రాపురం, హైదరాబాద్-502032. ఫోన్ No. 08455-280799, ఇ-మెయిల్ ఐడీ: iob2176@iob.in

**స్వాధీనతా ప్రకటన** (APPENDIX IV)(సెక్యూరిటీ కొరకు) (రూల్ 8(1))

ఇందుమూలముగా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ అధీకృత అధికారిగా దిగువ సంతకంచారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సంబంధిత రూల్ 3 తో కలిసి చదవవలసిన సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది.21.09.2022** న జారీ చేసిన **డిమాండ్ నోటీసు** అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన మొత్తం బకాయి **తేదీ. 21.09.2022** నాటికి **హోంలోన్ లోన్ ఖాతాకు రూ.6,74,255.13/-** (అక్షరాల ఆరు లక్షల డెబ్భై నాలుగు వేల రెండు వందల యాభై ఐదు రూపాయలు పదమూడు పైసలు మాత్రమే) మరియు అంగీకరించిన మెరిట్ చేయని వడ్డీ యొక్క కాంట్రాక్టులపరీత్యు లేని మరియు రిస్క్ ప్రకారం తదుపరి వడ్డీ, ఛార్జీలు 60వ రెజిస్ట్రేషనుకు సంబంధించి **ముణుగ్రేత : 1 శ్రీ కందబల్లి (ప్రసాద్,** ఇంటి నెం. 6-34/10/104, విజయ్ స్టార్స్ అపార్ట్‌మెంట్, శాంతి నిలయం, బాలాజీ నగర్, నగరం, దమ్మాయిగూడ, కేసర మండలం, మేడ్చల్, తెలంగాణ-500083 (ముణుగ్రేతగా మరియు తనఖాదారు) (ఇక మీదట ముణుగ్రేతగా గా పిలువబడును) వారిని కోరుచూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

**(1)** ముణుగ్రేతలు పరిసర ప్రాంతం సొమ్మును డిపాజిట్ చేసిన ప్రకారం తిరిగి చెల్లించుటలో విఫలమైనందుకు ఈ దిగువ సంతకంచారు పరిసర ప్రాంతంలోని వార్తా సంచిక ఈనాడు మరియు ఆంధ్రజ్యోతి దినపత్రికలలో సెక్షన్ 13(4) క్రింద దినం **తేదీ.15.02.2023** న సొచ్చిన నోటీసుకనుగుణంగా ప్రతిక్షేత్రంగా ముణుగ్రేతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**(2)**సొరాయ ప్రజలు మరియు ముణుగ్రేతలు ఆస్తిలో కుడుమొరుగుకుండరని మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క ఛార్జ్ కి లోబడి ఉంటాయని హెచ్చరిస్తున్నారు. **1. మొత్తం లోన్ - రూ.6,52,020.13** (ఆక్షరాల ఆరు లక్షల యాభై రెండు వేల ఇరవై రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రమే) కాంట్రాక్టు రేట్లు మరియు ఛార్జీలు మొదలైన వాటిపై వడ్డీతో పాటు, పైన పేర్కొన్న **తేదీ 21.09.2022** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేదీ నుండి తదుపరి చెల్లింపు వరకు తేదీ. డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత **(18.11.2022** రూ.**30000/-** మరియు **01.12.2022** తేదీన రూ.**13000/-** స్వాధీన చేసుకున్న తేదీ నాటికి వెల్లడించిన అదాయం రూ.**6,52,020.13** (ఆక్షరాల ఆరు లక్షల యాభై రెండు వేల ఇరవై రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రమే) రెజిస్ట్రేషన్ తేదీ వరకు ఒప్పంద రేట్ల ప్రకారం మీరైన ఛార్జీలు మీరైన ఇతర ఖర్చులతో చెల్లించాలి.

**(3)** ముణుగ్రేతలు, సెక్యూర్డ్ అస్తుల ముణు విమోచనంనకు గల కాలపరిమితి గురించి సరసు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లో గల నిబంధనలు పై శ్రద్ధ పమించవలసిన.

**స్థిరాస్తి వివరణలు**

రంగారెడ్డి జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, మేడ్చల్ సబ్-జిల్లా, కేసర మండలం, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ, దమ్మాయిగూడ కొలోని, నగరం గ్రామం, ఎసెనెం.398లో పొటా నెం.13 భాగం నందు 80.00 చ.గజాలు లేదా 66.88 చ.మీటర్ల రెసిడెన్షియల్ ఇన్ యూడసుకుని హద్దులు: **ఉత్తరం :** పొటా నెం.14, **దక్షిణం :** పొటా నెం.12, **తూర్పు :** పొటా నెం.13 భాగం మరియు 5'-0" సాధారణ మార్గం, **పడమర :** పొరుగువారి భూమి.

**తేది : 15.02.2023** సం/- అధీకృత అధికారి
**ప్రదేశం : రామచంద్రాపురం** ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్



## RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED

CIN:L66910TG1992PLC014708
Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony,Punjagutta Hyderabad Telangana,500082.India.

**31.12.2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలవిరివితికి సంబంధించి అడిటెడ్ స్టాండలోన్ అర్థిక ఫలితాల యొక్క సారాంశం**

(రూ.లక్షల్లో)

| క్ర.సం | వివరాలు | ముగిసిన త్రైమాసిక 31-12-2022 అడిటెడ్‌యంది | ముగిసిన తొమ్మిది నెలల 31-12-2022 అడిటెడ్‌యంది | ముగిసిన త్రైమాసిక 31-12-2021 అడిట్ చేయబడ |
|---|---|---|---|---|
| 1 | పూర్తి ఆదాయం | 135.45 | 104.53 | 0.00 |
| 2 | నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాలకు ముందు) | 43.64 | 111.41 | 22.77 |
| 3 | పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత) | 43.64 | 111.41 | 22.77 |
| 4 | పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత) | 32.66 | 83.36 | 17.04 |
| 5 | పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రిహెన్సివ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 32.66 | 83.36 | 17.04 |
| 6 | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ మూలధనం (ఫేస్‌వ్యాల్యూ రూ.10/- ప్రాత్యేకం) | 50.00 | 50.00 | 50.00 |
| 7 | నాలా ఒక్కింటికి రాబడి (రూ.10/- ప్రాత్యేకం) (వార్షికం కాదు) ఎ) బేసిక్: బి) డైల్యూటెడ్: | 6.53<br>6.53 | 1.67<br>1.67 | 0.34<br>0.34 |

**గమనిక:**

1. పై ఆర్థిక ఫలితాలు కమిటీచే సమీక్షించబడినవి మరియు 14వ్రిఖరి,2023 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా పరిశీలించబడినవి మరియు ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్‌ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌లు పై పేర్కొన్నని సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరాలు స్టాక్ ఎక్స్‌ఛేంజీల (s) వెబ్‌సైట్‌లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.richrichfinance.com పై అందుబాటులో ఉంటాయి.

By and on behalf of the Board of Directors of Rich 'N' Rich Finance and Holdings Limited
సం/-
అపూరవ్ మెహతా
పూర్తి కాలపు డైరెక్టర్
DIN:03023102

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2023



## SUPRA TRENDS LIMITED

CIN:L17121TG1987PLC007120
Registered Office: 112,A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD Telangana ,500027 India

**31-12-2022తో ముగిసిన మూడో త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవిరివితికి అడిటెడ్/లిమిటెడ్ రివ్యూడ్ స్టాండలోన్ అర్థిక ఫలితాలు**

(రూ.లక్షల్లో)

| క్ర.సం | వివరాలు | 31.12.2022తో ముగిసిన త్రైమాసికం అడిటెడ్‌యంది | 31.12.2022తో ముగిసిన కొలంబ త్రైమాసిక అడిటెడ్‌యంది | 31.12.2021తో ముగిసిన త్రైమాసికం అడిటెడ్‌యంది |
|---|---|---|---|---|
| 1 | పూర్తి ఆదాయం | 0.00 | 0.00 | 0.00 |
| 2 | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశాలకు ముందు) | (0.83) | (5.48) | (0.59) |
| 3 | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత) | (0.83) | (5.48) | (0.59) |
| 4 | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత) | (0.83) | (5.48) | (0.59) |
| 5 | కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం [కాలవ్యవధి కొరకు కంప్రిహెన్సివ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)] | (0.83) | (5.48) | (0.59) |
| 6 | ఈక్విటీ షేరా మూలధనం షేరా (రూ.10/-ప్రాత్యేక ప్రతిష్టర్ల దత్తిలో షేరా ) | 50.00 | 50.00 | 50.00 |
| 7 | షేరా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల షేరు) (వార్షికం కాదు)- ఎ) బేసిక్: బి) డైల్యూటెడ్: | (0.17)<br>(0.17) | (1.10)<br>(1.10) | (0.12)<br>(0.12) |

**గమనిక:**

1) పై ఫలితాలను ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14,ఫిబ్రవరి,2023 తేదీన నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్‌ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌ల యొక్క సారాంశంపై పిరంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్‌ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్:(www.supratrends.com) పై కూడా అందుబాటులో ఉంటుంది.

సుప్రా ట్రెండ్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
ఎం.ఏ.కె.కాశీద్ అమర్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:03597178

ప్రదేశం: హైదరాబాద్
తేది:14-02-2023



## Canara Bank
అహ్మదినగర్ బ్రాంచ్, రకబర్ సెక్షన్, రాజేంద్ర అపార్ట్-2, హైదరాబాద్
Email Id: recrohyd@canarabank.com

**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)**

సెక్యూరైటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దగుల పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతలకి/ సహ-రుణగ్రహీతలకి/ తనఖా దారు/ హామీదారులకి ఈ క్రింద పేర్కొన్న మీ యొక్క దగుల పేర్కొన్న ఖాతాలపై మీరు చెల్లించవలసిన బకాయిలను తెలియ చేయడమైనది. మీరు ఈ క్రింద పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. ఒకవేళ మీరు ఈ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనట్లయితే, మీ యొక్క ఖాతాలను తిరిగి చెల్లించడం కోసం ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారుడి/హామీదారుడి పేరు: **శ్రీ కందబల్లి (ప్రసాద్,** ప్లాట్ నెం.22, ఫ్లాట్-1, ప్రైమ్ విజన్స్, హిమాలయనగర్, పైట రంగారెడ్డి, తెలంగాణ-**501505.** (దుణగ్రహీత) రుణం నిశేంద్ర చాలా, భర్త: రుణం ఖజీనాధాయం, ప్లాట్ నెం.22, ఫ్లాట్-1, ప్రైమ్ విజన్స్, హిమాలయనగర్, పైట రంగారెడ్డి, తెలంగాణ-501505. (సహ-దుణగ్రహీత)

**బకాయి ఉన్న మొత్తం : రూ.87,02,340.00/-** (రూపాయలు ఎనభై ఏడు లక్షల రెండు వేల మూడు వందల నలభై యాభైపై) **ఆమార్చి** మరియు అదే-రోజు-వడ్డీ మరియు ఇతర వ్యయాలను కలుపుకొని. ఎసిసి నం:**29-01-2023,** లోన్ అకౌంట్ నెంబర్: **160000683146**

**సెక్యూరిటీ ఆస్తుల యొక్క వివరాలు:** ఆస్తికి సంబంధించిన పైట్ నెం.63లో ప్లిన్త్ విసాయం, మీశాత్మం 150చ.గ. పార్క్ సెంటు 144/పిసి, 144/పిడి, 144/పిఈ, సాహెబ్‌నగర్ కాలనీ

## మద్యానికి బానిసై హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-బోడుప్పల్

మద్యానికి బానిసై మనస్తాపంతో హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి ఏసీపీ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మేడిపల్లి ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎల్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రాథోడ్ తారాసింగ్ (47) సీతర్ హెడ్ క్వార్టర్స్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో తరుచూ దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి. మంగళవారం మద్యం తాగే విషయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరగడంతో భార్య వుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఎంతకూ తియ్యకపోవడంతో చుట్టుపక్కల వారితో కలిసి ఇంటి తలుపులు బలవంతంగా తెరిచి చూడగా ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్కు తారాసింగ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్లూ బకెట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-చంపాపేట

కమలానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసినా బ్లూ బకెట్‌ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, వి.యస్.రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శుభ్రత పాటిస్తూ శుభ్రమైన భోజనం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బందారి భాస్కర్, పాండల శ్రీను, కార్యకర్తలు, కమలా నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల పక్షపాతి సీఎం కేసీఆర్

- సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-బోడుప్పల్

దేశంలోని ఏ ప్రభుత్వం చేయని విధంగా బంజారాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం సద్గురు సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి.. 'మా తాండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతీ తండాలో సామన గ్రామ పంచాయతీ ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ దిశగా గిరిజన సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ గిరిజన బిడ్డల ఉన్నత కోసం ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు

తదితర రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరిజన విద్యార్థులు దేశానికి కీర్తి తెచ్చే దిశగా ఎదగడం సంతోషకరమన్నారు.గిరిజన విద్యార్థుల ఉచ్చిగా ఉపాధి అవకాశాల కోసం 10 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, అత్యంత ఖరీదైన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో బంజారా భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని సీఎం మరింత పెంచారని పేర్కొన్నారు.

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్యదైవత్వం, సంఘసేవకులని కొనియాడారు. సామాన్యుగా వుట్టి అసామాన్యుగా ఎలా ఎదగారో ఆచరించి చూపిన మహానుభావుడు...మనిషి మనీషిగా ఎలా ఎదగారో నేర్పిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితాన్ని అందరూ ఆచరించాలన్నారు. అనంతరం కార్పొరేటర్ సుభాష్ నాయక్ మేడిపల్లి మండల పరిధిలో "బంజారా భవన్" నిర్మించాలని మంత్రి మల్లారెడ్డిని అభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోని నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, అర్బన్ కమిషనర్ శంకర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ డా. పి. రామకృష్ణ రావు, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగుర్తి రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్ వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, బంజారా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల కలిసి ఆందోళన నిర్వహించారు. ఆలాగే మండలాల వారిగా విద్యార్థి కాలును భర్తీ చేయాలనీ కోరుతూ ఉప్పల్ మండల విద్యాధికారి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఉప్పల్‌లో పాటుగా ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో 900 మంది విద్యార్థులు చదువుకున్నారన్నారు. ఇంతమంది విద్యార్థిని విద్యార్థులకు 8 వాష్ రూమ్‌లు మాత్రమే ఉండడం సిగ్గుచేటన్నారు. స్కూల్ టిళ్లింగ్ కలర్ తగ్గగా చేయాలని కోరారు. మన ఊరు మనబడి పథకం ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు అమలు కాదని ప్రశ్నించారు. వెంటనే ఆ పథకాన్ని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో పాటుగా ఇతర ప్రభుత్వ పాఠశాలలకు కూడా వాటిల ప్రభుత్వంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాధికారులను మండలానికి ఒకరిని కేటాయించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ ఎఫ్ఐ ఉప్పల్ జోన్ కార్యదర్శి మణికంఠ, ఉప్పల్ మండల అధ్యక్షుడు శివ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని పాతిపెట్టాలి

- కేపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్

నవతెలంగాణ-తుర్కయాంజల్

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని మట్టి లో పాతిపెట్టాలని కేపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ అన్నారు.బుధవారం కేపీఎస్ తుర్కయాంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మనుష్యుని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ మను ధర్మ శాస్త్రాన్ని ముం దుకు తెస్తూ రాజ్యాంగాన్ని తుంగలో 22న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విడుదల చేయడం జరుగు తుందని, దానిని కేపీఎస్, అంబేద్కర్ ఇతర దళిత సామా జిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. అంబే ద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఉపయోగిం చేది లేదని ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నదని.. అందులో భాగంగానే మనుస్మృతి ని ముందుకు తీసుకొస్తున్నా న్నారు. దాన్ని విడుదల చేయడం అంటే మళ్ళీ మన సమా జాన్ని 100 ఏండ్లు వెనక్కు నెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావడం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ గత కొంతకాలంగా భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నం చేస్తున్నా యన్నారు. వెంటనే మను ధర్మశాస్త్ర రాజ్యాంగాన్ని విరమిం చుకోవాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని చెప్పి కేపీఎ స్ ఇతర సామాజిక దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. కేపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మాజీ పార్లమెంట్, శాసన సభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత మనిషాల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రా చారి అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి, కౌన్సిల్ సభ్యులు ముత్యం యాదిరెడ్డిలతో పాటు, పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించి వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ప్రజల నాయకుడు ధర్మభిక్షం అన్నారు. నిజాంను ఎదిరించి ప్రజల్లో ఉద్యమ చైతన్య స్ఫూర్తిని నింపిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షమన్నారు. కులవత్తుల అభివృద్ధి కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి, నిష్కళ్మషంతో దాన, ధర్మం చేసిన మహానాయకుడన్నారు. అందుకే ఆయనకు ధర్మభిక్షంగా పేరు వచ్చిందన్నారు. విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా హాస్టల్‌లను నడిపారన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ధర్మభిక్షం ఆడిటోరియం నిర్మాణానికి స్థలం ఇస్తానని ఇప్పిన హామీని నిలబెట్టి కోవాలన్నారు. అందుకు పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరినింగ్ నాయక్, నాయకులు కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్,నారాయణ వుల్లయ్య, యాదగిరి, నిరంజన్ చందన , సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మీరీపేట్ :** ధర్మభిక్షం 101 జయంతి సందర్భంగా చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషి తెలంగాణ సాయుధ

పోరాట యోధుడు, స్వాతంత్ర సమర యోధుడు ధర్మభిక్షం అని కొనియాడారు. సీపీఐ బాలాపూర్ మండల నాయకులు అయిలయ్య వెంకటరమణ రెడ్డి, సభ్యులు దశరథ, శంకర్, రాజు, లక్ష్మమ్మ, రజియా బేగం, అంజయ్య పాల్గొన్నారు.

## నేడు ఆశా వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, వారికి ఫిక్స్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా డిమాండ్ చేశారు. బుధవారం వారు నవతెలంగాణతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే ఆశా వర్కర్ల ధర్నాను రాష్ట్రంలో ఉన్న ఆశాలు దరూ భారీగా కదలివచ్చి ఇందిరా పార్క్ దగ్గర జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఆశాలు 18 సంవత్సరాల నుంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని.. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. పాంతోషికాలు పనితో పాటు పాంతోషికాలు లేని అనేక అదనపు పనులు ఆశాలు చేస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు లేపోగా తదితర ప్రభుత్వం నిర్వయించిన అన్ని పనులు ఆశాలు చేస్తున్నారన్నారు. ఇన్ని పనులు చేస్తున్న ఆశాలకి నేటికీ ఫిక్స్ వేతనం లేదని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కనీసం ప్రసూతి సెలవులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, 106 రోజులు ఆశాలు సమ్మె చేశారని... స్వయం గా ముఖ్యమంత్రి ప్రగతిభవన్‌లో ఆశలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో 6000 రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తర్వాత కలలలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఏపీలో ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా ఆశాలకు 10,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని కోరుతున్నా ప్రభుత్వం నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం అనేది చేయలేకపోవడం తెలిపారు. ఆశాలకు కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని, 2022 డిసెంబర్ 6 నుంచి నిరవధించిన టిప్రసి నర్సేకు ప్రభుత్వం అదనంగా డబ్బులు చెల్లించాలని, 2023 జనవరి 18 నుంచి నిరవధించిన కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలని, వనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

## సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి

నవతెలంగాణ-సరూర్‌నగర్

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సరూర్‌నగర్ ఏసీపీగా ఉన్న సీతారాం జహంగీర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెళ్లారు. ఈ మేరకు భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకి రెడ్డి బదిలీపై సరూర్‌నగర్‌కు వచ్చారు.

## 'ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి'

నవతెలంగాణ -సరూర్‌నగర్

విద్యార్థులు చదువును ఇష్టపడి చదువుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని భావ్యం పాఠశాల జెడ్ ఈ ఓ అంకమ్మరావు అన్నారు. భావ్యం పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కొన్నార గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకమ్మరావు, ప్రిన్సిపల్ అశ్వారా వులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో తరగా స్థిరవడాలని ఆకాం క్షించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలంటే కష్టపడి చదవాలని అన్నారు. ఆశ్చారావు మాట్లాడుతూ సమా జంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఎలా నడుచుకోవాలో సమన్వ లను ఒత్తిడిలను ఎలా అధిగమించాలో వారికి వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

## ప్రజా సమస్యలు గాలికోదిలి కేసీఆర్ భజన చేస్తున్న మంత్రి

- హత్ సే హత్ జోడో యాత్రలో తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన పెట్టి భజన రాజకీయాలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. 'హత్ సే హత్ జోడో' యాత్రలో భాగంగా బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ తరదడి ఇండ్లు, స్థలాల్లో నివాసముంటున్న వారిని ఇప్పుడు అవి ఎక్క బోయ భూములంటూ ఇబ్బందులు పెడుతుండటో బాధ్యత కలిగిన మంత్రిగా మల్లారెడ్డి ఆసెంట్లీలో కసినం చేసుకోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ముందు ప్రాంత ప్రజల సమస్యలు శాశ్వత పరిష్కారం చూపేందుకు గాను ఎస్ఎఫ్ఐ ప్రాజెక్టు కింద 110 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆర్థాలాలు చేశారేగాని ఇప్పటికీ ఆ పనులకు అతీగతీ లేకుండా పోయిందని విమర్శించారు.నగరంలో ఎక్కడా చూసిన రోడ్లు పరిస్థితి చాలా అధ్వన్నంగా తయారైన కనీసం స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే అందరికీ డబుల్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన హామీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిష్టార్ గౌడ్, 28 వ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్,కార్పొరేటర్ బొమ్మక కళ్యాణ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మియాదవ్ కాంగ్రెస్ నాయకులు అసర్ల బీరప్ప, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్ని మహేష్, మరు సుధన్ రెడ్డి,పోగుల వీర రెడ్డి,రాపోలు శంకరయ్యనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ గుప్త,పోగుల దిలీప్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,సింగిరెడ్డి రాజు రెడ్డి,జ్ఞానేశ్వర్,మేకల యాదగిరి,కాంగ్రెస్ రాపోలు రాము స్వామి, దానగళ్ల శ్రీరాములు, మైసగళ్ల రాజు పాల్గొన్నారు.

## నెర్రపల్లివాసులకు ఎకరాకు 800 గజాల స్థలం ఇవ్వాలి

నవతెలంగాణ-తుర్కయాంజల్

ఇబ్రహీంపట్నం మండలంలోని నెర్రపల్లి గ్రామం లోని రైతులకు ప్రభుత్వం సేకరిస్తున్న భూమి నుంచి ఎకరా భూమికి ఎనిమిది వందల గజాల చొప్పున ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో 600 గజాలు ఇస్తామని ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డీవో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎం రాజుకృష్ణారెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి సిపెచ్ మనియయ్య, రైతు సంఘం నెర్రపల్లి గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చర్చించామని తెలిపారు. రైతులకు ఎకరాకు 800 గజాలు ఇవ్వాల్సిందేనని కోరామన్నారు. ఈ విషయం పైఅధికారులతో చర్చించి రైతులకు తగిన సహాయం అందజేస్తామని ఆర్డీవో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ రైతు సంఘం కమిటీ సభ్యులు దుబ్బాక లింగం, బలయ్య, దాసు, బాలయ్య రంగయ్య, జంగయ్య నరసింహ, మల్లయ్య కిష్టయ్య పాల్గొన్నారు.

## రాయలోక్ ఫర్నీచర్ తన 142వ స్టోర్ను హైదరాబాద్లోని కొంపల్లిలో ప్రారంభించింది

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశం అంతటా ప్రతిష్టాత్మకమైన విస్తరణ ప్రణాళికలో భాగంగా, రాయలోక్ ఫర్నిచర్, హైదరాబాద్లోని కొంపల్లిలో మరో బ్రాండ్-ఎక్స్ క్లూజివ్ స్టోర్ను ప్రారంభించడం ద్వారా తన పాన్-ఇండియన్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. బ్రాండ్ యొక్క నిరంతర విస్తరణ డ్రైవ్ను సూచించే ఈ ప్రారంభంతో, రాయలోక్ ఫర్నిచర్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 150 వ్యాపార యాజమాన్యంలోని మరియు నియంత్రిత స్టోర్లను కలిగి ఉంది. బ్రాండ్-న్యూ స్టోర్ బెడ్రూమ్, డైనింగ్ మరియు లివింగ్ రూమ్ ఫర్నిచర్ యొక్క పెద్ద ఎంపికను అందిస్తుంది, అలాగే చక్కటి జీవనం కోసం వస్త్రగిరికరించిన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. వినియోగదారులకు వారి ఫర్నిచర్ కొనుగోళ్ల గురించి నిర్ణయాలు సహాయపడుతుంది. తీసుకోవడంలో శ్రీమతి (శ్రీలీల, భారతీయ నటి, శ్రీ విజయ్ వైర్యన్, రాయలోక్ ఫర్నిచర్, శ్రీ మధన్ సుబ్రమణ్యం, MD,రాయలోక్ ఫర్నిచర్, శ్రీ ప్రమయ్ను కరణం క్లస్టర్ హెడ్ - హైదరాబాద్, శ్రీ హెచ్.ఎస్. సురేష్ - రిటైల్ హెడ్ & Mr. ప్రశాంత్ S. కోటియన్, హెడ్- సేల్స్ & మర్చండైజింగ్ సమక్షంలో స్టోర్ ప్రారంభించబడింది.

## ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశానికి అతిథ్యమిచ్చిన మహీంద్రా యూనివర్శిటీ

నవతెలంగాణ-హైదరాబాద్ : మహీంద్రా యూనివర్శిటీ ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశం జబీ వల జరిగింది. మహీంద్రా యూని వర్శిటీ ఛాన్స్ లర్ ఆనంద్ మహీంద్రాతో పాటుగా బోర్డ్ సభ్యులు మినీత్ సచ్దేవ, ఫూర్వ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - మేనేజింగ్ డైరెక్టర్, టెక్ మహీంద్రా, సీపీ గుర్నాని, టెక్ మహీంద్రా, డాక్టర్ యాజుల మేదారి, వైస్ ఛాన్సలర్, మహీంద్రా యూనివర్శిటీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు భావి విస్తరణ ప్రణాళికలు, ఇతర విద్యా భాగస్వామ్యాలను గురించి చర్చించారు. ఈకోల్ న్యూల్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్యాక్టరీ మినాత్మమైన ప్రాజెక్టును ప్రదర్శిం చారు. ఈ ప్రాజెక్టులో బై-ఫైడైరెక్షనల్ చార్జర్ వంటివి సైతం ఉన్నాయి. రోబోటిక్స్ ల్యాబ్ను చెందిన విద్యార్థులు హ్యూమన్ ఆర్మ్ రీహాబిలిటేషన్ కోసం ఎక్స్-సూట్ డెవెం ఇచ్చారు. వీటితో పాటుగా అటానమస్ గైడెడ్ వెహికల్, లగోరీ కోసం ప్రోజెక్టెల్ లాంచర్ వంటివి ప్రదర్శించారు. ఆనంద్ మహీంద్రా, యూనివర్శిటీ సెంట్రల్ లైబ్రరీ ప్రారంభించారు. ఈ నూతన డిజిటల్ లైబ్రరీలో ఆర్ఎఫ్ఎండీ ఆధారిత ఆటోమేషన్ వ్యవస్థ ఉంది. ఈ వైపై ఆధారిత లైబ్రరీలో ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు కోసం ప్రత్యేక ఏర్పాట్లు సైతం ఇక్కడ ఉన్నాయి.

## పేద కుటుంబాలను అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యం

నవతెలంగాణ-బడంగ్ పేట్

నమాజంలో ఉన్న ప్రతీ నిరుపేద కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుక రావటమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల గుడ గ్రామంలో నివాసం ఉంటున్న పేదకుటుంబాలకు 60 గజాల నివాస స్థలం ఉచితంగా పంపిణీ చేశారు .అందులో కుర్మల్ గూడ, ఇంద్రనగర్‌లో నివాసం ఉంటున్న వి.రాములమ్మ భర్త శ్రీను, కే. బుమ్మమ్మ భర్త దేవయ్యలకు ఒక్కొక్కరికి 60 గజాల ఇంటి స్థలం మొత్తం 120 గజాల తన సొంత భూమిని ఉచితంగా పంపిణీ చేశారు.

## వినియోగదారుల కోసం సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్ : సెన్సోడైన్ తయారీదారుగైన హేలియన్ తన సరికొత్త ఉత్పాదన అయిన సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ ఆవిష్కారాన్ని ప్రకటించింది. వినియోగ

## కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం

నవతెలంగాణ-జవహర్ నగర్

కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం అని, భూమికోసం, భుక్తికోసం, సాయుధ రైతాంగ పోరాటంలో మనలేని కృషి చేసిన ధర్మభిక్షం నేటి తరానికి ఆదర్శప్రాయుడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ బాలమల్లేష్ అన్నారు. ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకొని బుధవారం కార్పొరేషన్ లో సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బాలమల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక పోరాటాలు, సామాజిక పోరాటాలు జమిలిగా జరిగినప్పుడే అట్టడుగు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పేద విద్యార్థుల కోసం హాస్టల్స్ నిర్వహించి చదువులు చెప్పించాడని కొనియాడారు. ధర్మభిక్షం ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, యాదగిరి, సుధాకర్, ఎల్లయ్య, మల్లిక, ఆశోక్, నాగేష్, సాయిల తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌కు రూ.25 కోట్లు మంజూరు

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం జవహర్ నగర్ కు రూ. 25కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. పూర్తిగా పేద ప్రజలే నివసించే జవహర్ నగర్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కోసం మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్, బడీ శాఖ మంత్రి కేటీఆర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రూ. 25 కోట్లు మంజూరు చేయడంపై జవహర్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజని పేర్కొన్నారు.

# కీసరగుట్టలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- జాతరలో 1000 మంది పంచాయతీ సిబ్బంది 1200 మంది పోలీస్ సిబ్బంది
- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి : ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి .ఆరురోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉండటంతో భక్తుల సౌకర్యార్థం జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేప ట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు నాలుగులైన్ల క్యూలైన్ విధానాన్ని ఏర్పాటు చేశారు. వారు ఎండలో ఉండకుండా క్యూలైన్ ,ఆలయ గోపురం ఎదురుగా చలువ పందిళ్ల వేశారు. కీసర గుట్ట జాతరలో

పంచాయతీ ,జీహెచ్ఎంసి పరిశుధ్ధ సిబ్బంది ముడు షిఫ్టుల వారిగా 24 గంటల పాటు 1000 మంది కార్మికులు విధు లు నిర్వాహించనున్నారు.వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం గురుకుల పాఠశాల వెనుక ,ముందు భాగ్ స్థలాన్ని కేటాయించారు. వీఐపీల వాహనాలను జిల్లా పరిషత్ వేదపాఠశాల వరకు అనుమ తిస్తారు. జాతర జరిగే ప్రాంతంలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేశారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా 24 గంటల పాటు విద్యుత్ ఉండేలా వనులు పర్యవేక్షిస్తున్నారు. కీసరగుట్ట జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భధ్రతను ఏర్పాటు చే రు. జాతర పరిసరా ప్రాంతమంతా సీసీ కెమెరాలను ఏర్పా టు చేశారు. 1200 మంది పోలిసులు జాతరలో బందోబస్తులో పాల్గొంటున్నారు.

### విష్ణుశ్వరపూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం...

కీసరగుట్ట జాతర బ్రహోత్సవాల్లో మొదటి రోజు విష్ణుశ్వర పూజ ,వుణ్యవాచనము ,పంచగవ్య స్థాపన ,రుత్విక్ వరణము ,యాగశాల ప్రవేశం ,ఋగాది స్థాపన ,అగ్ని ప్రతిష్ట ,వేరిపూజ ,గ్రహదోషాల తదితర పూజ కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వాహించనున్నారు .

### కీసరగుట్ట జాతరకు సర్వం సిద్ధం

కీసరగుట్ట జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సర్వం సిద్ధం చేశాం.స్వామివారి దర్శనం చేసు కునే సామాన్య భక్తులకు తగినిం నాలుగు లైన్ల క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు నిఘాను ఏర్పాటు చేశాం. అలాగే పరిసర ప్రాంతంలో పారిశుధ్య వనుల నిమిత్తం కార్మికులను షిఫ్టుల వారిగా విధులు ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. అధికారుల సహకారంతో జాతరను విజయవంతం చేస్తాం

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

### భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి

కీసరగుట్ట జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరిస్తున్నారు. కీసరగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. భక్తుల కోసం ప్రసాదాలు ,మంచినీరు , మరుగు దొడ్లు ,క్యూలైన్లు ,చలువపందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది.

- ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై ఆర్టీఏ నజర్

- త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్
- స్వచ్ఛందంగా చెల్లిస్తే పెనాల్టీలో 50శాతం రాయితీ
- లేకుంటే 200శాతం పెనాల్టీ తప్పదు : జేడీఏ పాండురంగ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న ట్రాన్స్‌పోర్టు వాహ నాలపై రవాణాశాఖ దృష్టిసారించింది. ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టి యత్నిస్తున్న రోడ్లపైకి వస్తున్న వాహన యాజమానులకు చెక్‌పెట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో క్వార్టర్ ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలకు విధించే ఫైన్‌లో 50శాతం రాయితీ కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ప్రస్తుతం జరుగుతున్న డ్రైవ్‌లో పట్టుబడితే 200శాతం పెనాల్టీ కట్టాల్సి వస్తుందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిష నర్(జేటీసీ) జె.పాండు రంగనాయక్ ట్రాన్స్‌పోర్టు వాహనా దారులను హెచ్చరించారు. హైదరాబాద్ జిల్లాలోని అయిదు ఆర్టీఏ కార్యాలయ పరిధిలో 9 త్రైమాసికాలుగా సుమారు 16,814 వాహనాలు త్రైమాసిక పన్నులు చెల్లించడంలేదు. సదరు వాహనాలను నుంచి రవాణాశా ఖకు క్వార్టర్ ట్యాక్స్ రూపంలో రూ.12.37 కోట్లు, పెనాల్టీ నుంచి రూ.5.31 కోట్లు రావాల్సి ఉందన్నా.. మొత్తం 17.68 కోట్లు బకాయిలు రావాలి. వీటిలో కాంట్రాక్ట్ క్యారేజ్(49) వాహనాలు నుంచి ట్యాక్స్ రూపంలో రూ.94.61లక్షలు.. పెనాల్టీలు రూ. 41లక్షలు ఉందన్నా.. ప్రయివేటు సర్వీసెస్ వెహికల్స్(20) నుంచి పన్ను, పెనాల్టీ కలిపి రూ.13 లక్షలు, మాక్సీ క్యాబ్స్‌లు(719) నుంచి పన్ను రూపంలో రూ.1.78కోట్లు, ఫైన్ రూ. 74లక్షలుగా ఉంది. అలాగే గూడ్స్ వెహికల్స్(14,974) నుంచి త్రైమాసిక పన్ను రూ.9.88కోట్లు, ఫైన్ రూ.3.88 కోట్లు రావాలి. అలాగే 368 ట్రూక్లర్ ట్రైలర్స్ నుంచి క్వార్టర్ ట్యాక్స్ రూపంలో రూ.12 లక్షలు, ఫైన్ రూపంలో రూ.5 లక్షలు రావాల్సి ఉందన్నా.. మరో 682 ఇతర వాహనాల ద్వారా రూ 39 లక్షలు ట్యాక్స్ రూపంలో, పెనాల్టీ రూపంలో రూ. 17 లక్షలు రావాల్సి ఉంది. కరోనా నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం రెండు త్రైమాసికాలకు సంబంధించిన పన్నులు కూడా రద్దు చేసిన విషయం తెలిసిందే. కాబట్టి జిప్పట్టెకా త్రైమాసిక పన్నులు చెల్లించాల్సిన సదరు వాహనదారులు స్పందించి ముందుకొచ్చి ట్యాక్స్, ఫెనాల్టీలు చెల్లించి నట్టయితే వారికి విధించిన ఫైన్‌లో 50శాతం రాయితీ లభిస్తుందన్నారు. లేకుంటే ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో పట్టుబడితే సదరు వాహనాలు సీజ్ చేయడమే కాకుండా 200శాతం పన్ను సైతం వసూలు చేస్తారు. ఈ పెనాల్టీని తగ్గించడానికి చట్టప్రకారం అవకాశం కూడా లేదని జేడీఏ పాండు రంగనాయక్ తెలిపారు. సదరు వాహనదారులు ప్రభుత్వం, రవాణాశాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నమీపంలోని ఈ-సేవా, మీ-సేవా కార్యాలయాల్లో వెంటనే ట్యాక్స్‌లు, పెనాల్టీలు చెల్లించాలని తెలిపారు.

రంగారెడ్డిలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎం. ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 41 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు, లారీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, కంపెనీల బస్సులు, ట్రాలీలు మొదలగు వాహన యాజమానులు వెంటనే తమ వాహనాలపై ఉన్న బకాయిలను నమీపంలోని ఈ సేవ, మీ సేవ కేంద్రాల ద్వారా చెల్లించాలని ఆయన సూచించారు.

## మనువాదం వద్దు.. భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం సూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనువాదాన్ని తిరస్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం సూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం నాగయ్య అన్నారు. మాటా ,డుతూ.. మనువాద ఫలితంగా దేశం ఎంతో వెనకబడిం దని, అటువంటి మనువాదాన్ని సనాతన రాజ్యాంగం అంటూ అదే రాజ్యాంగం నేటికీ కావాలని కుతంత్రాలు చేస్తున్నటువంటి దానికి వ్యతిరేకంగా భారతీయులందరూ గట్టిగా నిలబడాలని కోరారు. సూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నేటికీ మనువాదులు ప్రజలలో వైశాల్యాలు కలిగిస్తున్నారని దానికి కేంద్ర పాలకులు వత్తాసు పలికి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ప్రముఖ ప్రజాతంత్ర నాయకులు కోమటి రవి మాట్లాడుతూ మనుధర్మం ఒక అధర్మమని దానిని ఏనాడో అంబేద్కర్ గారు కాల్చివేశారని గుర్తు చేశారు. ప్రముఖ ఎక్టర్ మీడియా వ్యవస్థాపకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ మను సంస్కృతి అత్యంత హేయమైన సంస్కతి అన్నారు. పాత సనాతన మనువాదాన్ని పెకిలించి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న మతోన్మాదులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞగా అందరి చేత చేయించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి శివరామక్క , ఆంఎస్‌బాబ్ ప్రసాద్ , దుర్గయ్య రామలయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి

నవతెలంగాణ-కాప్రా

అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోడీకి భయమెందుకని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదానీ ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదని, అది అవినీతి పునాదులపైన నిర్మించిన సామ్రాజ్యమని విమర్శించారు. మోడీ కనుసన్నలలోనే ఎల్‌ఐసి నుంచి రూ. 80 వేల కోట్లు, ఎస్‌బీఐ నుంచి రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారని ఆరోపించారు. అదానీ కంపెనీల కుంభకోణాలను వెలికితీయాలని ప్రతిపక్షాలు, వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే, ప్రధాని ప్రతిపక్షాల మీదకు ఎదురుదాడికి పూనుకుంటున్నారని అన్నారు. పేద లకు ఇచ్చే సబ్సిడీలను క్రమేపి తగ్గిస్తున్నారని, ఆహార మీద రూ. 1 లక్ష కోట్లు తగ్గించారన్నారు.పేదవాడిని కొట్టి కార్పొరేట్ సంస్థలకు పెడుతున్నారని మండిపడ్డారు. అదానీ కుంభకో ణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేసి విచారణ చే యాలని, దేశ ప్రజల సంపదను యథేచ్ఛగా కాజేస్తున్న అదా నీ ఆస్తులను జాతీయం చేయాలని, ఆదే విధంగా ఆరెస్ చేసి, జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏ ఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, ఏఐ ఏఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, నర్సింహ్మ, సుధాకర్, రవి, జోషి, కిరణ్, రమణి పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ -నాచారం

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ టీసీ, మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి తెలిపారు. నాచారం అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా బొల్లంపల్లి షెడిక్ నియమితుడు ఉత్తర్వులు జారీ చేశారు. తర్వలోనే అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కషి చేస్తామని వెల్లడించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి సంఘ అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హేమంత్, నాగరాజు యాదవ్, సురేష్, స్వామి, ఆశోక్, గోపి, రాకేష్, కుమార్, సంజీవయ్య పాల్గొన్నారు.

## గిరిజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహానీయుడు సద్గురు సేవాలాల్

- ప్రజా గాయకుడు గద్దర్

నవతెలంగాణ- నేరేడ్ మెట్

గిరిజన బిడ్డల ఆరాధ దైవం, గిరిజనులను ఏకతాటిపై తీసుకువచ్చిన మహానీయుడు శ్రీ సద్గురు సేవాలాల్ అని ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ కొనియాడారు. కనాజి గూడలో లేబర్ అడ్డా వద్ద బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గద్దర్ మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐకమత్యంగా ఉండి, తమ హక్కుల సాధన కొరకు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సరితా అనిల్ కిషోర్, ఎస్ఐ అంబేకర్ గౌడ్, నిర్వాహకులు గోపాల్ నాయక్ సంచవ్, అనిల్, రాజు నాయక్, రవి నాయక్, మున్న నాయక్, బలరాం నాయక్, తిరుపతి నాయక్, బాలు నాయక్, హరియా, హరి, స్థానిక నాయకులు సంతోష్, ప్రభాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ సమస్యలపై చర్చించిన రవికుమార్

నవతెలంగాణ కంటోన్మెంట్



రామన్న గుంట చెరువు సమస్యను పరిష్కరిం చాలని ఈ విషయంపై పార్టీ పరంగా ఆందోళన కార్యక్ర మాలు చేపట్టే ఆవశ్యకత ఉందని వైయస్సార్‌టీపీ కంటోన్మెంట్ కన్వీనర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన జీహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ సమస్య లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. రామన్న గుంట చెరువు ఆక్రమాలకు కట్టాల గురవుతుందని, అభివద్ధి చేసి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేద న్నారు. అనంతరం కంటోన్మెంట్‌లోని పలు సమస్య లతో పాటు రామన్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు విషయ ంపై కూడా ఆయన ప్రస్తావించారు. రవికుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ సీఐగా సీతారాం

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా సీతారాం బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కౌంటర్ ఇంటలిజెన్స్ కు బదిలీ అయ్యారు. సరూర్ నగర్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతారాం జవహర్ నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి :

మల్కాజిగిరి సీఐ బి.రవికుమార్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంకిత భావంతో విధి నిర్వహణ చేపూలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీస్ సిస్టమను నిరాటంకంగా కొనసాగించాలన్నారు.


**CHANGE OF NAME**

I, **Valakati. Veeresham** H.NO 11-45 **Sanjay** Gandhi Nagar Shapur Nagar Hyd 55 T.S. CHANGE MY NAME **Vijaya kumar valakati** S/o **Janardhan**


**IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD. S.A. No. 399 OF 2019**

BETWEEN:
Sri. G. Shivaiah ... Petitioner/Applicant
And
Oriental Bank of Commerce & Another ... Respondents/Respondents

To : RESPONDENT-2
M/s Fides Chemicals,
Rep. by its Proprietor Sri. D. Sridhar, Aged About 45 years, Occ : Business, R/o H.no – 1-4-96/5, Street No.8, Habsiguda, Hyderabad-500007.

It is informed to you, that my client above named applicant filed the above SA 399 of 2019 before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted for 29.03.2023 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e 29.03.2023 at 11:00 A.M the matter will be decided on merits.

Hence this Notice
**T.SRIDHAR REDDY**
**ADVOCATE**
Flat No.301, SRIJA HOMES, , Advocates Meerpet, Hyderabad.097.
sridhar1858@gmail.com
Cell: 9948434342/8074073826

**IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT SECUNDERABAD A.S.No. 08 of 2023**

**Between:-**
Smt.Teela Anitha Vittal and 4 others .....Appellants
And
The Sub-Registrar, SRO Vallabhnagar
R.R.District and another .....Respondents

To
All Concerned
(Respondent No.2)

Please take notice that the Appellants herein filed the above Appeal before the above said Court aggrieved by Judgment & Decree Dt 03-01-2023 in O.S.No.106 of 2022 passed by the Hon'ble I Junior Civil Judge, City Civil Court at Secunderabad, and the said case stands posted to 29-03-2023. If you fail to appear before the Hon'ble XII Additional Chief Judge, City Civil Court, Secunderabad, the matter will be decided in your absence.

**// By the Order of the Court //**
**L.SRINIVAS PATEL**
**Advocate**
Ofice at 8-1-110/111, Shivajinagar Secunderabad-500 003 (Mobile No.9866648637)

**IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE CUM MVACT: CITY CIVIL COURT, AT HYD'BAD. MVOP No. 1772 of 2022**

**Between:-**
M.Santhosha & others .....Petitioners
AND
Masagoni Venkatesh Goud & others .....Respondents

**NOTICE**

To
Masagoni Venkatesh Goud
S/o.Mallesham, Aged Major, Occ: Driver of the Lorry R/o.Sanjaygandhi Nagar, Quthbullapur, Medchal District, T.S.
.....Respondent No.1.

Please take notice that the petitioners herein filed the above MVOP against you before the above said court claiming compensation on account of death of Merugoju Ravinder who died in a road accident. The above said case is posted to 10-03-2023 for your appearance and counter if any.

Therefore, you are hereby requested to appear before the above said court on 10-03-2023 at 10.30 a.m. and file your counter if any either in person or through Advocate duly instructed, failing which the matter will be heard in your absence.

**// BY ORDER OF THE COURT //**
**B.N.MADHUKER RAO**
**Advocate**
Counsel for petitioners.
Cell : 9704433975.

**PUBLIC NOTICE**

I, **Thella Shyam Surendra Reddy, S/o. Thella Anki Reddy,** Age: 41 years R/o. H.No.2-4-681, Plot No.27, Road No.10A, New Nagole Colony, Hyderabad-68, Cell No. **8897900117,** I would like to inform general Public that I have misplaced my Original Link Document Sale deed Doc **No.3124 and 3125 of 22015 dated 3rd July 2015.** Registered at Joint Sub Registrar Narayankhad, If any founds it, Kindly contact No.8897900117.

**M.Rami Reddy**
**Advocate**

**IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**
**A.S.No. 732 of 2021**

**Between:-**
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank)
Having its branch at Notaji nagar, Hyderabad .....PLAINTIFF
AND
M/s. YOUTH STYLE MENS WEAR & OTHER .....Defendant No.1 & 2.

TO,
1. M/s YOUTH STYLE MENS WEAR
Represented by Its Proprietor,
Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana, Aged: 47 Years, Occ: Business
Plot No.173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medchal Malkajgiri
2. Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana
Aged: 47 Years, Occ: Business
Plot No. 173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medchal Malkajgiri

**NOTICE TO THE DEFENDANTS No.1-2**
WHEREAS THE ABOVE NAMED PLAINTIFF HAS BEEN FILED A SUIT VIDE O.S NO.732/2021 UNDER SECTION 26 RMW UNDER ORDER VII RULE 1 TO 7 OF C.P.C, BEFORE HON'BLE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI AGAINST YOU AND THE SAME IS POSTED FOR YOUR APPEARANCE ON 21-04-2023.

WHOEVER MAY BE CONCERNED TO THIS PETITION ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 21-04-2023 AT 10.30 A.M IN PERSON FAILING WHICH THE PETITION WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

**BY ORDER OF THE HON'BLE COURT I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI.**

**ADVOCATE FOR THE PLAINTIFF: G. DURGA PRASAD,**
M.B.A., B.L.I.R.P.M.,
Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad-500 062. CELL: 9849708498

**PUBLIC NOTICE**

The general public hereby informed that MEDICHERLA SRI KRISHNA SATYA SHARMA S/o. LATE. M.NARSIMHA MURTHY, aged about 36 years, Occupation: Employee, Resident of Plot No.11, Road No.3, Vivekanandanagar Colony, Kukatpally, Hyderabad., has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned MEDICHERLA SRI KRISHNA SATYA SHARMA S/o LATE. M.NARSIMHA MURTHY, and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House No.4-32-1569/2/55 & 56, On Plot Nos.55 & 56, with built up area of 200 Sit of ACC, Land admeasuring 284 Sq.Yds, in Sy.Nos.278 to 281 & 318, Situated Chakradhari Nagar, Kukatpally Village & Municipality, Balanagar Mandal, Ranga Reddy District., and bounded by:
NORTH : 30'-0" Wide Road. SOUTH : House On Plot No.57, EAST : House On Plot Nos.29 & 30. WEST : 30'-0" Wide Road.

**R.VENKATESHWAR RAO**
**Advocate**
No. 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad -72
Cell : 9391093566 / 8519985755
Email : Venkateshwarraoadv@gmail.com

# బ్రహ్మోత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- కీసరగుట్ట జాతర ఏర్పాట్ల పరిశీలన
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర గుట్ట (శ్రీరామలింగేశ్వరస్వామి జాతర బ్రహోత్సవాలకు జిల్లా అధికారులు ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన విధంను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉత్సవాలు విజయవంతమయ్యేలా చూడాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని కీసరగుట్టలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే బ్రహోత్సవాల నేపథ్యంలో కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణతో కలిసి వనులను పరిశీలించారు. జాతర ప్రారంభం కాకున్న నేపథ్యంలో ఇప్పటి వరకు వనులు ఏ స్థాయిలో ఉన్నాయి ఇంకా ఏమైనా వనులు పెండింగ్లో ఉన్నాయా అనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జాతరకు సంబంధించిన ఏమైనా పనులు ఇంకా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కీసర గుట్టలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకి, ఆలయ కమిటీ చైర్మెన్ తటకం రమేష్ శర్మ, కార్యనిర్వహణాధికారి (ఈవో) సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, రమణమూర్తి, ఆర్డీవో రవితో పాటు ఆయా శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ (గురువారం) నుంచి 21వ తేదీ వ

నవతెలంగాణ 12
హైదరాబాద్
గురువారం 16 ఫిబ్రవరి 2023

## మనుస్మృతిని ఎక్కడ ఆవిష్కరిస్తే అక్కడ అడ్డుకుంటాం

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ మానవ హక్కుల ప్రకటన 1948 ప్రకారం భారత దేశ రాజ్యాంగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమైన మనుస్మృతిని ప్రపంచంలో ఏ దేశం అంగీకరించదనీ, ఆర్య అసమాన వర్ణ కుల ధర్మాల పరిరక్షణ కోసం ఏర్పడిన మనుస్మృతిని 1927 డిసెంబర్ 25న భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టారని దక్షిణ భారత సమితి కన్వీనర్ దీన్ ఫాక్టరీ ఆఫ్ ల ఉస్మానియా, తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం ఓయూలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాచీన రాజ్యాంగం పేరుతో బ్రాహ్మణులు ఆగ్రవర్ణాలు నయా బానిసత్వాన్ని బహుజనులపై రుద్దడానికి తిరిగి ప్రయత్నిస్తున్నారనీ, వారి ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. వాడ వాడలా మనుస్మృతిని తగలబెట్టాలని పిలుపు ఇస్తామనీ, భవిష్యత్తులో దాన్ని ఎక్కడ ఆవిష్కరించినా అంబేద్కర్ వాదులుగా రాజ్యాంగ సమానత్వ సూత్రాల అమలు కోసం పోరాటం చేస్తున్న వారిగా అడ్డుకుంటామని హెచ్చరించారు.

మాజీ టీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పాల్వాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్, అభిషేక్‌రెడ్డి, రావుల శ్రీకాంత్, ఇతర నాయకులు. నవతెలంగాణ-ఘట్‌కేసర్

పుల్లమ్మ దాడితో అమరులైన 40 మంది సీఆర్పీఎఫ్ వీర జవాన్‌లకు చుడీ బజార్ మాదిగ బంధు మిత్ర సంఘం అధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న సంఘం నాయకులు వెంకటేష్, బాల్కుకుండ్, నాగరాజు, అబిల్ కుమార్, శ్రీకాంత్, ధనరాజ్, సుమన్ కుమార్, తదితరులు. నవతెలంగాణ-ఘట్‌కేసర్

# శ్రీ సంత్ సేవాలాల్ కృషి ఎనలేనిది

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-ఘట్‌కేసర్

గిరిజనులను అభివృద్ధి బాటలో నడిపించడంలో శ్రీ సంత్ సేవాలాల్ కృషి ఎనలేనిదని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్బాస్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాబు, అధ్యక్షులు బీ.రామ్ కుమార్ నాయక్ అన్నారు. గిరిజన సంఘం గౌలిపుర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గౌలిపురలోని ఉపాధుల పార్వతి నగర్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం అన్నంతో భోక్కాట్ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ అని అన్నారు.

గిరిజనులను అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎన్నో ఉత్తేజిత కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. వారి బాటలో ఇప్పుడున్న గిరిజనులు నడవాలని గిరిజనులను, గోరుమాలీలను కోరారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజనులందరూ బక్కమత్యంతో సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూమిలు సమస్యలు, రిజర్వేషన్లపై ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకోవాలని గిరిజన ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి భీమా నాయక్, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శత్రు నాయక్, బిజ్జు నాయక్, ఎస్ కిషన్, శేఖర్, లోకా నాయక్, పవన్, రాజు, బద్రు చాంది, ముత్యాలు, జుమాని చైతన్య, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల సుందరీకరణకు కృషి : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట

పార్కులను నూతన అంగళాలతో సుందరీకరణకు కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీలో పరిధిలోని నూతనంగా రూ.33 లక్షలతో చేపట్టనున్న తులసి నగర్ పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఆహ్లదకరమైన వాతావరణం ఉండే విధంగా పార్కుల్లో సుందరీకరణ పనులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామనీ, అందులో భాగంగా పార్కుల్లో వృద్ధులు, మహిళలు కూర్చునేందుకు బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం, ట్రిల్స్, పెయింటింగ్ వేయడం, వివిధ రకాల మొక్కలు నాటడం, పార్కు ముందు భాగంలో ఆర్చ్ నిర్మాణం వంటి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. తులసి నగర్ కాలనీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్న మోడీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో బావ ప్రకటనా స్వేచ్ఛ, స్వతంత్ర మీడియా తళ్ళక సర్వాలను వేధించడానికి, భయపెట్టడానికి, ఆజిచివే యడానికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర దర్యాప్త సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. గుజరాత్ అల్లర్లపై బీబీసీ డాక్యుమెంటరీ ప్రసారం చేసిన కొన్ని వారాల వ్యవధిలో జరిగిన ఐటీ దాడులు ప్రతీకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీబీసీ మీడియా సంస్థపై ఐటీ దాడులను తీవ్రంగా ఖండించారు. పన్ను ఎగవేత ఆరోపణలపై న్యూఢిల్లీ, ముంబైలోని బీబీసీ కార్యాలయాపై భారత ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేయడం దారుణమన్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థలలో ఐటీ దాడులు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం భ్రాతిని, ప్రతిష్ఠను దెబ్బ తీశాయన్నారు. రాజ్యాంగంలో పొందు పరచబడిన వాక్ స్వాతంత్ర్యం, ప్రాథమిక సిద్ధాంతాలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తే ఉరుకునేది లేదనీ, బీబీసీకి ఆమ్ ఆద్మీ సంఘీభావంగా నిలుస్తుందని తెలిపారు. మీడియాపై దాడులకు కేంద్ర దర్యాప్త సంస్థలను ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యం మనుగడ సాగించిందని, దీన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని ఆయన హెచ్చరించారు.

## మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ ముగ్గు బస్తీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరీంషా కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మహనీయులు నడిచిన బాటలో నడుస్తూ దేశ సమగ్రతను కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. అలాంటి మహనీయుల విగ్రహాలు ప్రతి వీధిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, రామచందర్, ప్రవీణ్ గౌడ్, రోటరీ కాలనీ యాదగిరి, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకట్ రెడ్డి, ప్రముఖ వైద్యుడు రాజశేఖర్ గౌడ్, శ్రీహరి, ప్రభాకర్, వల్లాల రవి యాదవ్, రమేష్, జమాలుద్దీన్, లక్ష్మీ గణపతి దేవస్థానం ఛైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, భీష్మపతి, రాజు, అరుణ్, లక్ష్మణ్, విశ్వనాథ్, రాజు, శివ, కార్తీక్, శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అంబర్‌పేటలో బీజేపీ ఖాళీ

నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలో అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీ పూర్తిగా ఖాళీ అవుతుందని బీఆర్ఎస్ లీడర్ బి.నర్సింగ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గోల్నాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కనీసం ఒక్క రూపాయి నిధులైనా తెచ్చి అడగాలని ప్రశ్నించారు. కేవలం సీఎం కేసీఆర్‌ని విమర్శించడమే ఆయన పనైం అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించిన కనీసం కార్పొరేటర్లని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. డెవలప్‌మెంట్ కూడా చేసిన దాఖలు లేవన్నారు.

రాజ్‌భవన్‌లోని ప్రభుత్వ హైస్కూల్‌లో బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు విద్యార్థులకు రోడ్డు భద్రతపొలపై ట్రాఫిక్ నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో 400మంది విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిద్దిపేట్

## ఫ్రీ మెగా మెడికల్ హెల్త్ క్యాంపు పాడిగింపు

నవతెలంగాణ-ఘట్‌కేసర్

డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్ ఫ్రీ మెగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపు గడువును పొడిగించినట్లు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రెజర్డర్ డాక్టర్ సాబిర్ రసూల్ ఖాన్ తెలిపారు. గత నెల 30వ తేదీన ప్రారంభమైన ఈ క్యాంపు ఫిబ్రవరి 15తో ముగియనున్నది. రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని క్యాంపు వ్యవధిని మార్చి 2వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యసేవలు, ఖరీదైన వైద్య రక్త పరీక్షలన్నీ ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇన్ పేషెంట్ రోగులకు, వారి సహాయకులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించామని చెప్పారు. హాస్పిటల్లో 24 గంటల ఎమర్జెన్సీ వైద్య సేవలు, ల్రామ, ఎసీయూ, ఐడీ బ్యాంకుసేవలన్నీ ఉచితంగానే అందిస్తున్నామని చెప్పారు.

## మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ముషీరాబాద్

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ వివరాల ప్రకారం రాంనగర్‌కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు టిఫిన్ సెంటర్లలో వంట మాస్టర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసై నిత్యం భార్యతో గొడవపడి మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## జియాగూడ కుర్చీల గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఒక్కసారిగా ఎగసి పడిన మంటలు
- మూసి ఉండటంతో తప్పిన ప్రాణ నష్టం
- దాదాపు రూ.50 లక్షలకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని సందర్శించిన గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్





నవతెలంగాణ-ఘట్‌కేసర్

జియాగుడ దుర్గానగర్ కుర్చీల గోడౌన్‌లో ప్రమాదవసత్తు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కుర్చీల్లో తయారీకి వాడే ముడి సరుకులు స్పంజ్, ఉడ్, రెక్సిన్, వంటివి ఉండటంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. మంటలు పెద్ద ఎత్తున పొగలు ఎగిసివడటంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దుర్గానగర్ మూసి పరిషత్ ప్రాంతాలు పొగతో కప్పు పడ్డాయి. ఫైర్ ఇంజన్ ఆలస్యించడుకు ప్రయత్నించారు. మంటలు ఆదుపు కాకపోవడంతో 12 ఫైర్ ఇంజన్లు 10 వాటర్ ట్యాంకుల సహకారంతో నిప్పుంది నాలుగు గంటల పాటు శ్రమించి మంటలు ఆదుపులోనికి తీసుకొచ్చారు. గో డౌన్ మూసి ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్, ఫైర్ జిల్లా డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్, జలమండలి అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఆదే ప్రాంతానికి చెందిన ధన కుమార్ జెన్ 30 ఏండ్లుగా ఈ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. కరోనా పరిస్థితిలో రెండు నెలలుగా మూతపడింది. మెటీరియల్ అవసరాన్ని బట్టి తెరిచి తీసుకుని మూసివేసేవారు. ప్రస్తుతం మూసి ఉండగానే ఈ అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు రూ.50 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిలినట్లు వారు పేర్కొన్నారు. నమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సాబ్రినా తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత పెరిగిందన్నారు. బయటికి వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రిపడ్రేషన్ గురవుతారనీ, ఓఆర్ఎస్, జింక్ తీసుకోవాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని కోరారు. పాలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. జ్వరము, దగ్గు, ఆస్తమా లాంటి సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. బీపీ, షుగర్ రోగులకు మందులు అందిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. బయట దొరికే తినుబండారాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని ప్రజలకు ఉచిత కంటి వైద్యం అందిస్తూ అవసరమయ్యే వారికి మందులు, కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. యోగ లాంటివి నేర్పిస్తున్నామన్నారు.

## రిటైర్డ్ కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలి

నవతెలంగాణ-జంజాగిర్‌హిల్స్

రిటైర్డ్ అయిన కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం హాస్పిటల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులను సీగోయార్ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేబర్ డిపార్టుమెంట్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రూ.2100 వెంటనే పెంచాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్లను వెంటనే అమలు చేయాలనీ, ప్రతి కార్మికునికీ 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండగ జాతీయ సెలవులు ఇవ్వాలి కోరారు. రిటైర్డ్ అయిన కార్మికులకు చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహకారం చేయాలనీ, 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్ల ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికునికీ రెండు జతల డ్రెస్సులు, షూస్ కుట్టుగూలీ, ప్రతి మహిళా కార్మికురాలికి రెండు జతల చీరలు, జాకెట్స్, యాప్రాన్లు, షూస్, కుట్టుగూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్ హాస్పిటల్‌కు పర్మనెంట్ డైరెక్టర్‌ను నియమించాలనీ, నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీగోయార్ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేబర్ డిపార్టుమెంట్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రూ.2100 వెంటనే పెంచాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్లను వెంటనే అమలు చేయాలనీ, ప్రతి కార్మికునికీ 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండగ జాతీయ సెలవులు ఇవ్వాలి కోరారు. రిటైర్డ్ అయిన కార్మికులకు చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహకారం చేయాలనీ, 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్ల ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికునికీ రెండు జతల డ్రెస్సులు, షూస్ కుట్టుగూలీ, ప్రతి మహిళా కార్మికురాలికి రెండు జతల చీరలు, జాకెట్స్, యాప్రాన్లు, షూస్, కుట్టుగూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్ హాస్పిటల్‌కు పర్మనెంట్ డైరెక్టర్‌ను నియమించాలనీ, నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేష్, జనరల్ సెక్రెటరీ ఈ.నరసింహ, శ్రీనివాస్, వెంకటేష్, దేవిడ్, ప్రవీణ్, ఉర్మిళ, రాధిక, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అపోలో మెడికల్ కాలేజీలో 'పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా దినోత్సవం'

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ (ఎఐఎమ్ఎస్ఆర్, అపోలో మెడికల్ కాలేజీ ఎదారిలో పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు గల 150 పీడియాట్రిక్ కార్డియాక్ ప్రొసీజర్లు, సర్జరీలను నిర్వహించిన, అద్భుతమైన మైలురాయిని 2023 ఫిబ్రవరి 14న 'వరల్డ్ కంజెనిటల్ హార్ట్ డిసీజ్ డే' - పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా ప్రపంచ దినోత్సవాన పురస్కరించుకుని జరుపుకున్నది. కంజెనిటల్ హార్ట్ డిసీజ్ (సిహెచ్‌డి) అనేది పుట్టుకతో వచ్చే చాలా సాధారణ లోపం. ప్రతి 100 మంది శిశువులలో ఒక శిశువు దీని ద్వారా ప్రభావితం అవుతారు. పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు (సిహెచ్‌డి)లలో 25శాతం వరకు శిశువు జీవితంలోని మొదటి సంవత్సరంలోనే శస్త్రచికిత్స లేదా ప్రక్రియ అవసరం అవుతుంది. సీహెచ్‌డీ ఉన్న పిల్లలలో 90శాతం కంటే ఎక్కువ మంది యుక్తవయస్సు వచ్చే వరకు జీవిస్తున్నారు. ఈ భారీ మైలురాయిని సాధించడంలో పాలుపంచుకున్న అపోలో మెడికల్ కాలేజ్ పీడియాట్రిక్ నివుణులు బృందం సభ్యులైన పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ శ్రీ కృష్ణ, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ అమోల్ గుప్తా, పీడియాట్రిక్ అనస్థటిస్ట్, ఇంటెన్సివిస్ట్ డాక్టర్ మీనా ట్రెహన్, పీడియాట్రిక్ కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్, డాక్టర్ సునీల్ కుమార్ స్రైన్‌లను ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ రీజనల్ సీఈఓ వై.సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా, ఆరికెర గ్రామంకు చెందిన పీడియాట్రిక్ ఐసియూ నుంచి డిశ్చార్జ్ అయిన 150వ శిశువు అయిన 2 సంవత్సరాల 8 నెలల బాలుడు, మాస్టర్ కురువ మనీశ్ తల్లి దండులు కురువ (శ్రీ రాములు, ఉమా దేవిలను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ఈ మగశిశువు పుట్టినప్పుడే నాలుగు గుండె లోపాలతో ఒక ఆరుద్రెన పరిస్థితితో బాధపడుతున్నాడు. ఫాలోట్ లోపాల టెట్రాలాజీ కారణంగా తక్కువ ఆక్సిజన్ కరిగిన రక్తం గుండె నుండి మిగిలిన శరీరంలోని అవయవాలకు ప్రవహిస్తుంది. మహిళ తన గర్భధారణ సమయంలో రుబెల్లా (జర్మన్ మీజిల్స్) వంటి వైరల్ అనారోగ్యంకు గురికావడం, మాత సంబంధీకులలో మద్యపానం లేదా కుటుంబ చరిత్ర కలిగి ఉండడం వంటి వి ఇందుకు దారితీసే ప్రమాద కారకాలు. క్లిష్టమైన బసిలర్ నిర్వహించడం ద్వారా - టెట్రాలజీ ఆఫ్ ఫాలోట్ యొక్క పూర్తి మరమ్మతు ద్వారా చికిత్సను అందించగా, శిశువు కోలుకోగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు.

## సంత్ సేవాలాల్ మహారాజు జయంతి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎసిఎఆర్ హిల్స్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ వద్ద బంజారా సోదరులు, సోదరీమణులు ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్యమ్మ వడేల్ ఫ్లాగ్ని వెంలుగులో పూజలు నిర్వహించారు. అనంతరం బంజారా నాయకులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, బంజారానాయకులు భారీగా పాల్గొన్నారు. బంజారానాయకులు, మహిళలు, బోరబండ నుంచి మోతీనగర్ మీదుగా ఎసిఆర్ హిల్స్ వెంలుగు వరకు, సుమారు 1000 మంది ఆటపాటలతో డ్యాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించి, సంత సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.

**ఓయూ :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

విద్యార్థులు, అధ్యాపకులు శ్రీ సేవా లాల్ స్ఫూర్తితో ఎంచుకున్న రంగంలో ముందుకు పోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మి నారాయణ కోరారు. ఓయూలో బుధవారం ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.బి.ఎంగం నాయక్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని నిర్వహించారు. వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్థిల కమిషనర్ శంకర్ నాయక్, గౌరవ అతిథులుగా ఓయూ రిజిస్ట్రర్ లక్ష్మి నారాయణ, ఓఎన్‌ఏ, రెడ్యా నాయక్, యూటీ డీన్ ప్రొ. మల్లేశం, ఓయూ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ నిజాం సుగర్ అండ్ కేన్ కమిషన్ అండ్ ఎండీ నిజాం సుగర్ లిమిటెడ్ డైరెక్టర్ మాలోత్ భద్రు నాయక్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.చంద్రు నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ సెల్ డైరెక్టర్ చలువ వెంకటేశ్వర్లు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొండ నాగేశ్వర్, మైనార్టీ సెల్ డైరెక్టర్ సయ్యద్ అజీమ్ ఉనిసా బేగం, ఎంబీఏ, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాములు, పిజిఆర్‌డిసి డీయ్యాట్ డైరెక్టర్ ప్రొ.ఆశీకే, ఇతర ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

**హిమాయత్ నగర్ :** బంజారా, లంబాడా ఆరాధ్య దైవం సంత్

## విశ్వకర్మ జాతికే వన్నె తెచ్చిన దరువు అంజన్న

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం జగద్గిరిగుట్ట వారితో సత్కారం, విశ్వకర్మ జాతిలో పుట్టిన కవి గాయకుడు దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో చేసిన విరోచిత త్యాగానికి నిబద్ధతను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో "నంది అవార్డు" పొందడం. మాస్టర్ జీ ఫౌండేషన్ వారిచే "జానపద కళానిధి" బిరుదు తీసుకోవడం విశ్వకర్మ జాతికే గర్వకారణం అని కొనియాడారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం జగద్గిరిగుట్ట వారు, స్థానిక పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వబ్రాహ్మణ పీఠం హైదరాబాద్ వారు,

# ఓటేస్తామా?

## బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

### బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు

### వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు

### పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం

### నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం

### నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

**ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చొకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.**

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాళ్ల వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాల దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. బలేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ బలేంద్ర పాలనలో లోక్‌సభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూడని పరిస్థితులను మించిన దృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. బలేంద్ర పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపులు, అభ్యర్థులను నిలువుతున్నాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

**మద్యం.. నగదు ప్రవాహం**

**ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విచ్చల విడిగా ప్రయోగిస్తున్నది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోవిది జిల్లాల్లో లక్షల రూపాయల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్టన్ల మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్టు ఎన్నికల అధికారి చెప్పారు.**

హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనిపించని ఆందోళన ఇప్పుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నదన్నారు. గతేడాది డిసెంబర్ 31న 'జీరో హింసకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టే పిలుపునిచ్చే స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మాత్రం భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. 'ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా ఐక్య కోరుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్లు చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ బలేంద్ర కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు.

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుండటంపై సీపీఐ(ఎం) అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి లేఖ రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను

**త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ**

ఆయన జత చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా అందోళనకర అంశమని ఏచూరి పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన ఇసి సమావేశంలో కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకొనే పిలుపునిని తాము అందోళన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ సమావేశంలో ఈసి హామీ ఇచ్చిందని ఏచూరి గుర్తు చేశారు. ఆ హామీకి భిన్నంగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకుంటున్న వ్యవహారాలపై మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జరుగుతున్న జోక్యాలను తక్షణమే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరిశీలకుల దృష్టికి నివేదికలు తెప్పించుకొని కేంద్ర హోంమంత్రితో సమావేశమైన ఎన్నికల అధికారులపైనా, బీజేపీ వాళ్లపైనా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామని ఆయన తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### బరిలో 259 మంది

ఈనెల 4న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, ఐదింటిలో దాని మిత్రపక్షం ఐటీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాలు (ఇందులో సీపీఐ(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సాధించిందని దూరదర్శన్ న్యూస్ రాసుకొచ్చింది. 6,646 సీట్లలో 5,652 సీట్లు ఏకగ్రీవం అయ్యాయని పేర్కొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమనేది ఎన్నికల సక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో బెదిరింపులు, దమ్ము పంపకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ ఆసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురు కావనడానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర ట్రైబల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏఏడీసీ) పదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరుపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశమూ లేకుండా పోయింది. బయటి వ్యక్తులు తమ ఓటును నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అవినవు బలగాల మోహరింపునకు ఆ సమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

2022, జులైలో రాష్ట్రంలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. హింస చోటు చేసుకున్నప్పటికీ సాక్షాత్తు సీఈఓనే ధ్రువీకరించారు. అయితే ఆ తర్వాత మాత్రం తమ ఎలాంటి దిద్దుబాటు చర్యలకూ దిగలేదు. మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, జర్నలిస్టులు అనే తేడాలు లేకుండా.. వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ కార్యకర్తల దాడులు గత బలేంద్రలో నిత్యకృత్యమయ్యాయి. ఓటర్లను బెదిరించడం.. వినకపోతే భౌతిక దాడులకు దిగడం వంటివి కాషాయపార్టీ చేసింది. ఇండ్లు, దుకాణాలు, పార్టీ కార్యాలయాలు, సొంత వ్యాపారాలు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు, సంబంధిత నాయకులు, వ్యక్తులకు చెందినవాటికి నష్టం చేకూర్చే చర్యలకు దిగింది. ఓటర్ల పద్ధతి, పోలింగ్ బూత్‌ల దగ్గరకు సీపీఐ(ఎం) అభ్యర్థులెవరూ వెళ్లకుండా చూడాలని బీజేపీ పార్టీ నాయకులే వారి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం.

# వ్యవసాయ జాతీయ మహాసభలు షురూ...

జెండా ఆవిష్కరిస్తున్న విజయరాఘవన్

# కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

**మతోన్మాద ఎజెండాతో దోపిడీకి..**

ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి తెచ్చిపెడుతున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత మర్లలను రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అడ్డకి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని గుర్తుచేశారు. నగదు బదిలీ ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందని, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తుత్తునియలేకపోతున్నదనీ, రకరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిరర్థకంచాలనీ, ఈ క్రమంలో అందరినీ కలుపుకుపోవాలని సూచించారు. అలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ముందుకెళ్ల తోందని అన్నారు.

**పేదరికం పోవాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్**



పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సౌభ్రమవుతుందనీ, దీనికోసం కార్మిక సంఘాలు ఉమ్మడిగా పోరాడాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పదో మహాసభలో ఆయన సౌభ్రత్ర సందేశమిచ్చారు. ఇటీవల కాలంలో అస్థిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాదుల దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి వచ్చేందుకైనా ఉన్న అన్ని అవకాశాలనూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

**అన్ని పోరాటాలకు మా మద్దతు : భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్**



దేశంలో కీలకమైన వరిస్తి తుల్లో ఏఐఏడబ్ల్యూయూ మహాసభలు జరుగుతున్నాయనీ, పేదరికం పోవాలనీ, సామాన్య ప్రజల మను గడ కోసం సంఘం నిర్వ హించే అన్ని పోరాటాలకు బీజేఎయూ తరువున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐఏడబ్ల్యూయూ మహాసభలో సౌభ్రత్ర సందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఐక్యంగా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు.

**అమరవీరులకు నివాళి...**

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళులర్పించింది. ఏఐఏడబ్ల్యూయూ జాయింట్ సెక్రెటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు.

**మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు**

మహాసభ నిరర్వహణకు వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్. అంబిక్, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూపేంద్ర చానూ, బ్రిజ్‌లాల్ భర్తి

**తీర్మానాల కమిటీ :** వి.శివదాసన్, ఎస్.చంద్రన్, తుషార్‌మోహ్, ఆర్.వెంకట్రాములు, దుర్గాస్వామి, శ్యామలేదే, చంద్రప్ప హెూన్మేర,

**అర్హతల కమిటీ :** విక్రమ్‌సింగ్, సిబి దేవదరునమ్, ఎ.అమృతలింగం, డి.నుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ, ప్రేమసింగ్, నిర్మన్ సర్దార్

**మినిట్స్ కమిటీ :** బలిరామ్ బుంజే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, షకీర్ హుస్సేన్, సతీష్‌కుమార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

**స్టీరింగ్ కమిటీ :** ఎ.విజయరాఘవన్, బీ.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టార్, అమియ పాత్ర, భానూలాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూప్, చాందీఖాన, కె.కోమలకుమారి, తుషార్‌మోహ్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భార్తి, వి.శివదాసన్, విక్రమ్‌సింగ్.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం తెలిపారు. త్రైపాంగ పోరాట సమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికీ మహాసభ సంతాపం ప్రకటించింది. వీరికోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్నపుడు చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది. ఆత్మహత్యకు ప్రాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హింసాత్మ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయిన వారికీ, వేర్పాటువాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

# క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

## ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య

### మరింత బలోపేతం దిశగా కార్యాచరణ

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామనీ, అదే సమయంలో కార్యకర్తలు, వాలంటీర్ల కష్టపడి ఏర్పాటును పూర్తి చేశారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ సందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్లోని మిడ్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడులను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాలీకు ముఖ్యంగా హారా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అనంతరం ఇబీవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచిందని వివరించారు. అయినా మొక్కవోని ధైర్యంతో తాము మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో స్వల్ప లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుత భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయనీ, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ వనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

**ఉద్యమ స్ఫూర్తితో ముందుకు**

ఐద్వా బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక ఘోష్ బోస్ బెంగాల్లో సుదీర్ఘకాలం తరువాత జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఐద్వా తరువున సౌభ్రత్ర సందేశం ఇవ్వడం సంతోషంగా ఉన్నదని ఐద్వా జాతీయ నాయకులు, బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక ఘోష్ బోస్ అన్నారు. ఎఐఏడబ్ల్యూ మహాసభలో బుధవారం ఆమె సౌభ్రత్ర సందేశం ఇచ్చారు. దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక రంగంలో ఉన్న మహిళలపై పీటి ప్రభావం ఎక్కువగా పడుతోందని పేర్కొన్నారు. అలాగే ఆర్థిక అసమానతల ప్రభావం కూడా మహిళలపైనే ఎక్కువగా ఉంటోందని తెలిపారు.

**బీజేపీ మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి**

ఎన్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

దేశంలో బీజేపీ మతోన్మాదం పెరుగుతోందనీ, విద్యావ్యవస్థలోనూ జొరబడి ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగాలతో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విద్యా వ్యవస్థలో జరుగుతున్న మతోన్మాద చర్యలను అడ్డుకోవాలని అన్నారు. దీనికి విద్యార్థులుగా తాము పోరాడుతున్నామని, అన్ని రంగాల ప్రజలను కలుపుకుపోవడం ద్వారా బీజేపీని అడ్డుకోవచ్చని తెలిపారు. దేశంలో ఏమి జరుగుతుందో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాయకత్వం వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు ఎక్కువ తెలుస్తుందని అన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి పోరాడటం ద్వారా బీజేపీని అడ్డుకోవాలని సూచించారు.

**తెలంగాణ ప్రతినిధులు...**

**ఉద్యోగ అవకాశం**

ప్రముఖ తెలుగు దినపత్రిక నవతెలంగాణ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పనిచేయుటకు ట్రైనీ/లేటెర్లు (ఇంగ్లీషు మరియు తెలుగు అనువాదకులు) కావలెను. ఆకర్షణీయమైన వేతనం + ఇంక్రిమెంట్లు ఇంటర్వ్యూ పై లేదా ఫ్రీలాన్స్ పై లేదా ఫ్రీలాన్స్ పై ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

నవతెలంగాణ
యం.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్టీసి కళ్యాణమండపం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020.
ఫోన్: 9490099090, 9490099054



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.